జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT


Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

మాస్టర్ కే TV
(అంబేడ్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
విలేకరులు కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
కొత్తవారికి అవకాశం కల్పించబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944, 8919820678

సంపుటి 4 సంచిక 156 | హైదరాబాద్, మార్చి 25 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# ఎవరి లెక్కలు వారివే..!



హైదరాబాద్, మార్చి 24, ప్రజా పాలన ప్రతినిధి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత తెలంగాణలో రాజకీయం ఒక్కసారిగా మారింది. సాగర్ ఉప ఎన్నిక షెడ్యూల్ ఎప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూసిన ప్రధాన పార్టీలు అభ్యర్థిత్వం విషయంలో మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. మాజీ మంత్రి జానారెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేస్తుండగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్,బీజేపీలు మాత్రం సామాజిక సమీకరణాలు, ప్రత్యర్థుల ఎత్తుగడల పై కొత్త లెక్కలేస్తున్నాయి. ఏప్రిల్ 17న నాగార్జున సాగర్ ఉపఎన్నిక జరుగనుంది. అయితే ఇక్కడ త్రిముఖ పోరా,ద్విముఖ పోరా అన్నది అభ్యర్థుల ఎంపిక,పార్టీల ఎత్తుగడలను బట్టి ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఎన్నికల గోదాలో దిగిన సీనియర్ నేత జానారెడ్డి చాపకింద నీరుల ప్రచారాం చేస్తున్నారు. అయితే అధికార పార్టీలు టీఆర్ఎస్, బీజేపీ శిబిరాల నుంచే ఎలాంటి ఉలుకు పలుకు లేదు. బై ఎలక్షన్ షెడ్యూల్ వచ్చేసినా కసరత్తులు చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ సమయంలో టీఆర్ఎస్, బీజేపీలు వేస్తున్న ఎత్తుగడలే రాజకీయంగా చర్చకు కారణం అవుతున్నాయి. టీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే నోముల కుటుంబానికి టికెట్ ఇస్తారని తొలుత ప్రచారం జరిగినా.. జనారెడ్డిని ఎదుర్కొనేందుకు వారి శక్తి సరిపోదని టీఆర్ఎస్ లోనే చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఇదే వ్యూహంతో వెళ్లి దుబ్బాకలో చతికిలపడింది గులాబీ దళం. దుబ్బాక,గ్రేటర్ ఎదురు దెబ్బల తర్వాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విజయం టీఆర్ఎస్ లో కాస్త ఆత్మస్థైర్యాన్ని పెంచింది. ఇప్పుడు ఇదే ఊపును సాగర్ ఉపఎన్నికలోనూ కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. మరి అభ్యర్థి ఎవరన్నదే పార్టీ కేడర్ ని టెన్షన్ పెడుతుంది. ఇక బీజేపీ పరిస్థితి దీనికి రివర్స్‌లో ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరాజయం ఎదురు కావడంతో.. సాగర్‌లో రచించే రణతంత్రంపై కమలనాథులు కుస్తీ పడుతున్నారు. బీజేపీ నుంచి ఎవరు బరిలో ఉంటారో ఇంకా స్పష్టత రాలేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా బరిలో దిగి పల్లాకి గట్టి పోటీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న పేరు సైతం బీజేపీ నేతల్లో చర్చకు వస్తుంది. సాగర్ ఉప ఎన్నికలో కుల సమీకరణలు సైతం కీలకం కానున్నాయి. బీజేపీ రెడ్డి సామాజికవర్గానికి టికెట్ ఇస్తే.. బీసీని బరిలో దించాలనే ఆలోచనలో టీఆర్ఎస్ ఉందట. కాంగ్రెస్ నుంచి జానారెడ్డి పోటీ చేస్తుండటం వల్ల రెడ్డి సామాజికవర్గం ఓట్లు చీలి పరిస్థితి మరింత సానుకూలంగా మారుతుందనే లెక్కల్లో ఉందట గులాబీ శిబిరం. అయితే బీజేపీ కూడా ఇదే వ్యూహంతో తాము కూడా బీసీ సామాజికవర్గానికే టికెట్ ఇవ్వాలని అనుకుంటోందట. మరోవైపు రెడ్డి సామాజిక వర్గం నేతల నుంచి కూడా రెండు పార్టీలకు ఒత్తిడి ఉండటంతో వీరి లెక్కలు ఎప్పుడు తేలతాయా అన్న ఆసక్తి ప్రధాన పార్టీల నేతల్లో ఆసక్తి రేపుతుంది

# మున్సిపాలిటీల అభివృద్ధికి చర్యలు:కేటీఆర్



హైదరాబాద్,మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం కేసీఆర్ నేతృత్వంలో పౌరుడే కేంద్రంగా పురపాలక శాఖలో నవీనమైన ఆలోచనలు తీసుకొస్తూ కొత్త పురపాలక చట్టాన్ని ఇదే సభలో ఆమోదించుకున్నాం. గుణాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై సభ్యులు మాట్లాడిన అనంతరం పురపాలక శాఖ పద్దులపై మంత్రి కేటీఆర్ వివరణ ఇచ్చారు. పురపాలనలో, ప్రజా సేవలో అందరూ కలిసే వచ్చేలా ముందుకు వెళ్తున్నాం. పట్టణీకరణ అత్యంత వేగంగా జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటిగా ఉందన్నారు. భవిష్యత్‌లో పట్టణ జనాభా 50 శాతానికి చేరే అవకాశం ఉంది. దీనికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు, వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పురపాలికల అభివృద్ధికి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తూ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని చెప్పారు. ప్రజా ఉపయోగమైకరమైన కార్యక్రమాలు చేపట్టామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల కాలంలో పురపాలికల్లో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేస్తామన్నారు. వీటికి రూ. 500 కోట్లు బడ్జెట్‌లో పెట్టుకున్నాం. ప్రతి మున్సిపాలిటీలో ఆధునిక వైకుంఠధామాలు ఏర్పాటు చేసి తీరుతామన్నారు. ఇందుకు రూ. 200 కోట్లు బడ్జెట్‌లో కేటాయించామన్నారు. పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టామని తెలిపారు. గతంలో ఉన్న వాహనాలకు అదనంగా 4 వేల వాహనాలను సమకూర్చి చెత్తను తరలిస్తున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు లేని మున్సిపాలిటీ అంటూ లేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్లను అన్ని మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేస్తున్నాం. 11 మున్సిపాలిటీల్లో ఇప్పటికే ఈ ప్లాంట్లు పూర్తయ్యాయి. మిగతా మున్సిపాలిటీల్లో పనులు కొనసాగుతున్నాయి. పబ్లిక్ టాయిలెట్‌ల నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఇప్పటికే 14 వేల మరుగుదొడ్లను పూర్తి చేశామన్నారు. తాగునీటి కోసం కష్టాలు లేకుండా చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వమే మిషన్ భగీరథపై ప్రశంసలు కురిపించింది అని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# సుప్రీం సీజేగా తెలుగు తేజం ఎన్వీ రమణ!



న్యూఢిల్లీ,మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి: అత్యున్నత న్యాయస్థానం తెలుగు ఠీవితో కళకళలాడబోతోంది. తెలుగు తేజం జస్టిస్ ఎన్‌వీ రమణ భారత దేశ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా బాధ్యతలు స్వీకరించేందుకు మార్గం సుగమమవుతోంది. ఆయనే తన వారసుడని ప్రస్తుత సీజేఐ జస్టిస్ ఎస్ఏ బాబ్డే సిఫారసు చేశారు. జస్టిస్ బాబ్డే ఏప్రిల్ 23న పదవీ విరమణ చేయబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన వారసుడి పేరును సిఫారసు చేయాలని ప్రభుత్వం సీజేఐని కోరిన సంగతి తెలిసిందే. కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ శుక్రవారం జస్టిస్ బాబ్డేకు ఓ లేఖ రాసినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ వార్తా సంస్థ వెల్లడించింది. జస్టిస్ ఎన్‌వీ రమణ 48వ భారత ప్రధాన న్యాయమూర్తి కాబోతున్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని ఓ రైతు కుటుంబం నుంచి వచ్చారు. ఆయన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా 2000 జూన్‌లో నియమితులయ్యారు. అనంతరం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. 2014 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రస్తుతం సుప్రీంకోర్టులో జస్టిస్ ఎస్ఏ బాబ్డే తర్వాత సీనియర్ మోస్ట్ జడ్జి.


జమ్మూ-కశ్మీరులో ఇంటర్నెట్ సస్పెన్షన్‌ను తక్షణమే సమీక్షించాలని రూలింగ్ ఇచ్చిన ధర్మాసనంలో జస్టిస్ రమణ కూడా ఉన్నారు. ప్రధాన న్యాయమూర్తి పదవి సమాచార హక్కు చట్టం పరిధిలోకి వస్తుందని చెప్పిన జడ్జీల ప్యానెల్‌లో కూడా ఆయన ఉన్నారు. జస్టిస్ బాబ్డే 47వ సీజేఐగా 2019 నవంబరులో ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ ఎన్‌వీ రమణను తదుపరి సీజేఐగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి, సంబంధిత లేఖ నకలును జస్టిస్ రమణకు కూడా జస్టిస్ బాబ్డే అందజేశారు. సీజేఐ జస్టిస్ బాబ్డే పంపిన సిఫారసును కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ కేంద్ర హోం శాఖకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నివేదిస్తారు. అనంతరం ప్రధాని మోదీ రాష్ట్రపతి రామ్‌నాథ్ **(మిగతా 2లో..)**



## త్వరలో వర్సిటీల్లో నియామకాలు : మంత్రి సబితా

హైదరాబాద్,మార్చి 24, ప్రజా పాలన ప్రతినిధి: యూని వర్సిటీ నియామకాలకు అడ్డంకులు తొలగిన నేపథ్యంలో త్వరలోనే పోస్టుల భర్తీ చేపట్టనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పాఠశాల విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య పద్దులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధాన మిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్‌స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సౌకర్యాల కల్పనకుగాను ఈ ఏడాది రూ.2 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కమిటీలో తనతోపాటు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉన్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల టీచర్ల జీతాలపై ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు.

# తెలంగాణలో డిగ్రీ, పీజీ పరీక్షలు వాయిదా




హైదరాబాద్,మార్చి 24, ప్రజా పాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే విద్యాసంస్థలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించిన రాష్ట్రప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో డిగ్రీ, పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసినట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి ప్రకటించారు. కరోనా కారణంగా అన్ని యూనివర్సిటీల పరిధిలోని పరీక్షలు వాయిదా వేశామని, పరీక్షలు రీ షెడ్యూల్ చేస్తామన్నారు.

# భారత్‌లో కరోనా కొత్త వేరియంట్..

## ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం




హైదరాబాద్,మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ వేరియంట్లు మళ్లీ విజృంభిస్తున్న విషయం తెలిసిందే. ఇండియాలోనూ కరోనా వేరియంట్లు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. భారత్‌లో కొత్త కరోనా వేరియంట్ కూడా ఉన్నట్లు ఇవాళ కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. భారత్‌లో వ్యాప్తి చెందుతున్న కరోనా వైరస(SARS-CoV-2) జన్యువులను శాస్త్రవేత్తలు పరిశీలించారు. జీనోమ్ సీక్వెన్స్‌లో సరికొత్త వేరియంట్ భారత్‌లో ఉన్నట్లు గుర్తించామని కన్సోర్టియమ్ ఆఫ్ జీనోమిక్స్(ఐఎన్ఎస్ఏసీఓజీ) తెలిపింది. ఈ విషయాన్ని ఇవాళ కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.కేంద్ర ఆరోగ్యశాఖశ ఏర్పాటు చేసిన జీనోమిక్స్ కన్సోర్టియంలో మొత్తం జాతీయ పరిశోధనశాలలు ఉన్నాయి. ప్రస్తుతం వ్యాప్తి జరుగుతున్న కోవిడ్ 19 వైరస్ కేసులకు సంబంధించిన జీనోమ్ సీక్వెన్సింగ్‌ను ఐఎన్ఎస్ఏసీఓజీ స్టడీ చేస్తున్నది. భారత్‌లో జరుగుతున్న పరిణామాలను.. ప్రపంచ దేశాలతో ఆ గ్రూపు పోలుస్తున్నది. వైరస్‌కు చెందిన జీనోమ్ వైరియంట్లు సహజమని, దాదాపు అవి అన్ని దేశాల్లో ఉన్నట్లు జీనోమిక్స్ పేర్కొన్నది. వేర్వేరు దేశాలకు చెందిన స్ట్రెయిన్లతో పాటు భారత్‌కు చెందిన ప్రత్యేకమైన వేరియంట్‌ను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. డబుల్ మ్యూటెంట్ వేరియంట్‌ను దేశంలోని 18 రాష్ట్రాల్లో గుర్తించినట్లు ఆరోగ్యశాఖ చెప్పింది. జీనోమిక్స్ ల్యాబ్‌లు ఇప్పటి వరకు 771 వేరియంట్లను





## తొమ్మిది లక్షల విలువగల గుట్కా పట్టివేత

పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 24 :ఖమ్మం:-నేలకొండపల్లి మండలం పైనంపల్లివద్ద అక్రమంగా తరలిస్తున్న గుట్కా అంబర్ ప్యాకెట్లు సుమారు రూ 9 లక్షల విలువ గల గుట్కా ప్యాకెట్లను విశ్వాస నీయ సమాచారం మేరకు. టాస్కోఫోర్స్ మరియు నేలకొండపల్లి పోలీసులు. పట్టుకున్నారు ఒక కారు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు ఈ ఆపరేషన్ లో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ. వారి సిబ్బంది. మరియు నేలకొండపల్లి ఎస్సై అశోక్ రెడ్డి, పోలీసు సిబ్బందితో పాల్గొన్నారు

## పిల్లలకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం అవసరం సర్పంచ్ పెంటమళ్ల మల్లమ్మ



పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 24 :కోనాయిగూడెం అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, చొరవతో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకం కింద మంజూరైన. రూ.1 లక్ష రూపాయల విలువ గల ఆట వస్తువులు ను ఏర్పాటు చేయడం జరిగింది....ఆ ప్లే మెటీరియల్ ను. సర్పంచ్ పి.పుల్లమ్మ, ఎంపీడీఓ బీ.రవికుమార్, సీడీపీవో బాలాత్రిపుర సుందరి, ప్రారంభించారు అనంతరం సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ మాట్లాడుతూ పిల్లలు మానసిక ఉల్లాసం గా ఎదగాలంటే వారికి ఇలాంటి క్రీడా పరికరాలు ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగమణి, కార్యదర్శి వీరబాబు, ఉప సర్పంచ్ నరసయ్య, వార్డు సభ్యులు రంగయ్య, పూజరాని, గ్రామ పెద్దలు వడ్లమూడి గురవయ్య, బిందె ముత్తయ్య, టీచర్.నాగమణి, ఆయా సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా:కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో నే ఉంటూ, గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ మధుర నగర్ లో సీసీ రోడ్లు, డ్రైనేజి, పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తనిఖీ చేసారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన కాలనీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. కాలనీల్లో అవసరమైన సిసి రోడ్లను, వీధిలైట్ల ను ఏర్పాటు చేస్తానని, డ్రైనేజ్ సమస్యను కూడా పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా బ్యాగులు పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ , నేలకొండపల్లి పోలీసులు

పాలేరు( ప్రజాపాలన ప్రతినిధి)మార్చి 24 :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామం వద్ద విశ్వసనీయ సమాచారం. మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ వెంకట్రావు ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక పోలీసులతో కలసి నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పదంగా కనిపించిన టిఎస్ 04 ఇఎక్స్ 7800 గల కారును తనిఖీ చేయగా నిషేధిత పొగాకు మరియు గుట్కా ఉత్పత్తుల 19 సంచులు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ. 8,69,000 / - వుంటుందని టాస్క్ ఫోర్స్ ఏసీపీ తెలిపారు. గుట్కాతో పాటు నిందుతులు విజయ్, వంశీ, సతీష్, దుర్గాలను పట్టుకున్నారు. ప్రధాన నిందితుడైన నాగరాజు పరారీలో ఉన్నాడని తెలిపారు.

కర్ణాటక్ర రాష్ట్రం బీదర్ లో కొనుగోలు చేసి అక్కడ నుండి అక్రమంగా రవాణా చేస్తూ..ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం గ్రామీణ మండల గ్రామాల్లో విక్రయించడానికి గుట్కాను తీసుకువస్తున్నారని పోలీసుల విచారణలో వెల్లడించారు. చట్టపరమైన చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకున్న గుట్కా నిందుతులను నేలకొండపల్లి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ రవికుమార్, ఎస్ఐ ప్రసాద్, నేలకొండపల్లి ఎస్సై అశోక్, పిసిలు హమీద్, చెన్నారావు, సూర్యనారాయణ,



# జర్నలిస్టులకు కరోనా టీకా ఇప్పించాలి

### జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం.రవీందర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 ( ప్రజాపాలన ) : జిల్లాలోని జర్నలిస్టులు అందరికీ కరోనా టీకా ఇప్పించాలని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం రవీందర్ అన్నారు. బుధవారం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్ షిండే అనంతగిరిలోని ఆడిటోరియంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ, జిల్లాలో 560 మందికిపైగా జర్నలిస్టులు ఉంటారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దృష్టికి తీసుకువచ్చారు. ఏడాది కాలం పాటు కరోనా స్టేజి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు కూడా జర్నలిస్టులు కరోనాకు భయపడకుండా విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఫ్రంట్ వారియర్స్ అని వైద్య ఆరోగ్య సిబ్బందికి, పోలీసులకు, ఉద్యోగులకు కరోనా టీకాను ఇవ్వడం జరిగిందన్నారు. కానీ జిల్లాలోని జర్నలిస్టులకు ఎక్కడ కూడా కరోనా టీకా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ప్రాణాలకు తెగించి విధుల్లో ఉండి న్యూస్ కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులందరికీ కరోనా టీకా తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుధాకర్ షిండే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జర్నలిస్టులందరికీ కోవిడ్ వ్యాక్సినేషన్ ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏడాది కాలం పాటు ప్రజల్లో ఉన్న మీకు తప్పని సరిగా కరోన టీకా అందిస్తామని అన్నారు. అంతేకాకుండా దీర్ఘకాలి క వ్యాధి ఉన్నవారు వ్యాక్సినేషన్ కు దూరంగా ఉంటే బాగుంటుం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌర వ అధ్యక్షులు గిరీశ్వర స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు వెంకటరమణ, గుట్ట మీది నరసింహులు, కోశాధికారి టీ గోపాల్, జాయింట్ సెక్రెటరీ సత్యం, మహేష్, సభ్యులు వెంకట్, గైబులు, ప్రమోద్, అశోక్,జగదీష్, ప్రవీణ్ చారి, విజయ్, పాల్గొన్నారు.

## రక్తం ఇవ్వడమంటే ప్రమాదంలో ఉన్న వారికి ప్రాణం నిలపడమే



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నాడురక్తదాన శిబిరం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదు బండలోని తన నివాసం వద్ద కొండాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘునాథ్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బిజెపీ నాయకులు ఎం.రవి కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి, రవికుమార్ యాదవ్ లు మాట్లాడుతూ అవసరమైన వారికీ రక్తం ఇవ్వడమంటే ప్రమాదంలో ఉన్న వారికీ ప్రాణం నిలపడమేననే అటువంటి రక్తం దానం చేయడానికి ప్రతి ఒక్కరూ సేవా భావంతో, ఐక్యమత్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు రక్తం దానం చేయడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. ముఖ్యంగా యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అన్ని దానాలలో రక్తదానం గొప్పదని, రక్తదానం ప్రాణ దానంతో సమానమని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి వేరొకరికి ప్రాణ దాతలుగా నిలబడాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 ( ప్రజా పాలన ) : ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ఈరోజు అనంతగి టీబీ ఆసుపత్రి ఆడిటోరియంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులు భయపడాల్సిన అవసరం లేదని, క్రమం తప్పకుండ డాక్టర్ ల పర్యవేక్షణలో మందులు వాడితే ఆరు మసాలాలో రోగం పూర్తిగా నాయమౌతుందని తెలియజేసినారు. ఈ వ్యాధి పట్ల వైద్య శాఖ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రాస్తులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు, మందులు అందించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీబీ వ్యాధిగ్రాస్తులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. క్షయ లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి వారికి అవసరమైన టెస్టులు చేయించాలని ఆషా వర్కర్లను కోరారు. టీబీ వ్యాధిగ్రస్తులతో మమేకమై వారికి మంచి సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి, ఆషా వర్కర్లకు కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధిపై వైద్య శాఖ అధికారులు మంచి సేవలు అందిస్తున్నందుకు వారికీ, ఆషా వర్కర్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుధాకర్ షిండే, %ణతీ%. అరవింద్, ప్రోగ్రామ్ ఆఫీసర్ %ణతీ%. లలిత వైద్య సిబ్బంది, ఆషా వర్కర్లు, టీబీ రోగులు తదితరులు పాల్గొన్నారు.

## కరోన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తే.. క్షయవ్యాధిని తరిమి కొట్టినట్లే!!




మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం( ప్రజా పాలన) నెల్లికుదురు మండల కేంద్రంలో నేడు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లతో మండలంలో అంబేద్కర్ సెంటర్ వద్ద కు ర్యాలీ నిర్వహించారు, మన పంతం క్షయ వ్యాధి అంతం అనే నినాదాలతో ముందుకు కదిలారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ 1882 రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త ప్రయోగశాలలో టీబీ బ్యాక్టీరియా మార్చి 24న కనిపెట్టాడు అందువల్ల మార్చి 24 ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంగా జరుపుకుంటారు,చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల టీబి ని తరిమి వేయొచ్చు అని తెలిపారు, కరోనా నియమాలు పాటిస్తే టీబీ కూడా మన చెంతకు రాదని చెప్పారు, టీబీ లక్షణాలు వ్యక్తి యొక్క రోగనిరోధక శక్తి ని చంపి వ్యక్తి కూడా మరణించే దిశకు తీసుకెళ్తాయి,అలాగే శ్వాసకోశ మీద కూడా ఎక్కువగా దాడి చేయడం క్షయ లక్షణం, క్షయ వ్యాధి వల్ల మరణాలు ఎక్కువ కావడంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు ప్రపంచ దేశాలలో భారతదేశం మూడోవంతు ఉందని పరిశోధనలు చెబుతున్నాయి అందువల్ల తగు జాగ్రత్తలు పాటించకపోతే రిస్క్ లో పడతామని వైద్యులు చెప్పారు టీబీ ఉన్న వ్యక్తి

సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని మాస్కు పెట్టుకోవాలని బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయకుండ దేశం సమాజం కాపాడుకోవడం మానవతా దృక్పథం అని కోరారు

## సుప్రీం సీజేగా తెలుగు తేజం ఎన్వీ.రమణ!

(మొదటి పేజీ తరువాయి)

కోవింద్‌కు నివేదిస్తారు. ఆ తర్వాత రాష్ట్రపతి సీజేఐని నియమిస్తారు. జస్టిస్ రమణ ఏప్రిల్ 24న ప్రమాణ స్వీకారం చేస్తారు. 1957 ఆగస్టు 27న జన్మించిన జస్టిస్ రమణ 2022 ఆగస్టు 26 వరకు సీజేఐగా కొనసాగుతారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు నుంచి సీజేఐగా నియమితులయ్యే రెండో సీజేఐగా ఆయన రికార్డు సృష్టించబోతున్నారు. సీజేఐగా తొలిసారి బాధ్యతలు నిర్వహించిన తెలుగు తేజం జస్టిస్ కోకా సుబ్బారావు. ఆయన 1966-1967 మధ్య కాలంలో సీజేఐగా వ్యవహరించారు. అంతకుముందు ఆయన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు.

## భారత్‌లో కరోనా కొత్త వేరియంట్..

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించాయి. 10787 పాజిటివ్ కేసులను పరిశీలించిన తర్వాత ఆ వేరియంట్లను పసికట్టారు. వీటిల్లో 736 శ్యాంపిళ్లలో యూకే వేరియంట్ వైరస్ ఉన్నట్లు తేల్చారు. 34 శ్యాంపిళ్లలో సౌత్ ఆఫ్రికా వేరియంట్ ఉన్నది. మొత్తం 18 రాష్ట్రాల్లో కరోనా వేరియంట్లను గుర్తించినట్లు జీనోమిక్స్ పేర్కొన్నది. అంతర్జాతీయ ప్రయాణికుల నుంచి సేకరించిన శ్యాంపిళ్లపై జీనోమ్ సీక్వెన్సింగ్ విశ్లేషణ జరిగినట్లు కేంద్రం పేర్కొన్నది. మహారాష్ట్ర నుంచి సేకరించిన శ్యాంపిళ్లలో వైరస్ ఎక్కువగా పరివర్తన చెందినట్లు గుర్తించారు. %జు484ూ, ూ452=% మ్యుటేషన్లతో.. ఇమ్యూనిటీ తగ్గుతుంది. 20 శాతం వరకు శ్యాంపిళ్లలో ఇలాంటి మ్యుటేషన్ వైరస్‌లను కనుగొన్నారు.

## గ్రామాలలో సీ సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**ఒక సీసీ కెమెరా వంద మంది తో సమానం**
**నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలకం**
**అడిషనల్ ఎస్పి వైవిఎస్ సుధీంద్ర**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 24(ప్రజాపాలన, ప్రతినిధి): ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పరుచుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ వై వి ఎస్ సుధీంద్ర, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావులు అన్నారు. బుధవారం మండలములోని చిలేటి గూడా గ్రామంలో సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పరచుకోవాలని వీటితో గ్రామాలలో నేర పరిశోధన చాలా వరకు తగ్గుతుందని, ఒక కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు. నేరాలు జరిగిన సమయంలో చూసినవారు ఎవరు సాక్ష్యం చెప్పకపోయినా సీ సీ మెరాలు ఉంటే నిందితులను త్వరగా పెట్టుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి అచ్చేశ్వర్ రావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, సర్పంచ్ మహేష్, సీఐ అశోక్, తదితరులు ఉన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




ఆసిఫాబాద్ జిల్లా మార్చి24(ప్రజాపాలన, ప్రతినిధి):స్వాతంత్రం కోసం కృషి చేసిన అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అజాది స్వాతంత్ర భారత్ అమృత ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం జిల్లా అదనపు ఎస్పీ వై.వి.ఎస్ సురేంద్ర తో కలిసి కొమరం భీమ్ చౌక్ నుండి గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం, గాంధీ, అంబేద్కర్, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పోరాటాల ఫలితమే ఈనాడు స్వేచ్ఛా వాయువులు విల్ పిలుస్తున్నారని అన్నారు. వారి పోరాటాలు ఎప్పటికీ మరువకూడదని సూచించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తుందని దీన్ని ఆధారంగా చేసుకుని భారత అమృత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా 75 వారాలు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భీమ్ ఆదివాసుల కోసం ఎంతగానో పోరాటం చేశాడని ఆయన పేరుమీద జిల్లా ఏర్పాటు చేయడం, ఆదివాసీల కలల నిజం చేయడమేనన్నారు. కులమతాలకతీతంగా నవ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి అచ్చేశ్వర్ రావు, సీఈవో సాయా గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ, సీ ఐ అశోక్, జిల్లాలోని ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి ఉత్పత్తి పై ముందస్తు అవగాహన:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 ( ప్రజా పాలన ) : కుల్కచర్ల మండల రైతులు అందరు ఎఫ్ పిఒ ద్వారా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు తెలియజేశారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హలులో శ్రీరామ లింగేశ్వర సిరిధాన్యాల మహిళా రైతు ఉత్పత్తి దారుల సంస్థ (ఎఫ్ పిఒ ) రైతులకు మామిడి ఉత్పత్తిపై ముందస్తు ప్రణాళిక అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, గత సంవత్సరం ఎఫ్ పిఒ ద్వారా 94 టన్నుల మామిడి పండ్లను రైతుల నుండి సేకరించి విక్రయించడం జరిగిందని, ఈసారి 102 మంది రైతుల నుండి 165 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లు కొనుగోలు చేయనున్నట్లు తెలియజేశారు. ఇందుకు గాను రైతుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని రైతులు చిరు ధాన్యాలు ఎక్కువ పండిస్తున్నందున వారి సౌకర్యార్థం ఒక మిల్లింగ్ ప్రాసెసర్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఎఫ్పు పిఒ కొత్తగా ఒక మల్టిక్రాప్ హార్వెస్టర్ ను కూడా కొనుగోలు చేయనున్నట్లు తెలియజేసినారు. మండలంలో రాబోవు రోజులలో మామిడి, చిరు ధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ మామిడి మొక్కలు నాటుకోవడానికి అవకాశం ఉన్నదని తెలిపారు. మామిడి రైతుల పంట దిగుబడి, లాభాలు ఎక్కువగా వచ్చే విధంగా ఒకేసారి కాకుండా కనీసం మూడు సార్లు పంటను తెంపే విధంగా అవగాహన కల్పించారు. ఇట్టి పండ్లను గ్రేడింగ్ చేసి అమ్మడంవల్ల అధిక లాభాలు వస్తాయని సూచించారు. అధికారులు మామిడి పంట ఉత్పత్తిపై, మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు




జిల్లా కలెక్టర్ మండలంలోని కామునిపల్లి గ్రామ స్మశాన వాటిక నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మంది కార్మికులను పెట్టి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున బేస్మెంట్ పనులు పూర్తి చేయించి మొదటి విడత బిల్లులు చెల్లింపునకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, హార్టికల్చర్ అధికారి చక్రపాణి, డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం శోభా, జడ్పీటీసీ రాందాస్ నాయక్, కంపెనీ డైరెక్టర్ కవిత, మండల మహిళా సంఘం అధ్యక్షులు అలివేలు, %ూ=/ ాజు% ఉమేష్ కుమార్, సర్పంచ్ మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాగపల్లి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



వెల్గటూర్, మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామ శ్రీ నాగ పెల్లి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రారంభించారు. బుధవారం రోజు ప్రాబోదిగా, విశ్వక్సేన వీధి, ఛతు: స్థానార్చన: గిరి ప్రదక్షిణ, అపరిష్టయనహెూమవిది, బలిహరణం, అప్రతిరద, యోగ చైతన్య హెూమం, తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం ఉబయ వేదాంత సూర్య పంచాంగ కర్త శ్రీ జగన్నాథం విష్ణువర్ధనా ఆచార్యుల దివ్య కరములతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సింహాచలం మురళీధర స్వామి, స్థానాచార్యులు తిరునాహరి శ్రీనివాసాచార్య, ఆలయ అర్చకులు జగన్నాథం శ్రీనివాసాచార్య, ఆలయ చైర్మన్ పూదరి రమేష్, కార్యదర్శి అల్లునూరి సతీష్, సర్పంచ్ మెరుగు కొమురయ్య, ఎం.పీ.టీ.సీ సప్న జ్యోతి రాజు, ధర్మ కర్తలు దాసరి రామచంద్రరావు, అన్నమనేని గజేంద్ర రావు, గౌరీ లక్ష్మీనారాయణ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు నక్క హనుమాడ్లు, పులి ఎల్లయ్య దావన పెల్లి రమేష్ భోగి సాగర్, బావనపెల్లి హరీష్, పులి ప్రశాంత్, అలుగునూరి మల్లేశం, శ్రియఃజగన్నాథ వేదపాఠశాల వేదే విద్యార్థులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# దళిత సంఘాలన్నింటికీ కన్నీళ్లతో క్షమాపణలు చెప్పిన రంగా కిరణ్



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి:రంగా కిరణ్ కు అంబేద్కర్ గారి పట్ల జరిగిన దృష్టాంతం దురదృష్టకరం అని శోచనీయమని భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం నాయకులు మద్దెల శివ కుమార్ కూ సపాటి శ్రీనివాస్ మందా హనుమంతు చంద్రగిరి గోపీచంద్ అర్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని మరియు కోలపూడి ధర్మరాజులు ఉద్ఘాటించారు. 24 03 2021నాడు స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడారు. ఇదివరకే రంగా కిరణ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని పాలతో కడిగి పూలమాలలు వేసి కన్నీళ్లతో క్షమాపణలు నివాళులర్పించారు అప్పుడు కొందరు మన దళిత సంఘాల నాయకులు ఆయనను గట్టిగా తీవ్రపదజాలంతో మందలించి బుద్ధి చెప్పినారు. అయినా రంగా కిరణ్ తిరిగి పూర్తి పశ్చాత్తాపంతో కన్నీటితో దళిత సంఘాల నాయకులు అందరికీ తమక్షమాపణలు తెలియజేశారు. ఈ మొత్తం ఉదంతంపై భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం నుండి నాయకులు మంద హనుమంతు చంద్రగిరి గోపీచంద్ అర్ కోలపూడి ధర్మరాజు తదితరులు నిజ నిర్ధారణ కమిటీ గా వెళ్లి విషయం అంతటిని కూలంకషంగా తెలుసుకొని నిజానిజాలను పరిశీలించి ఈ అనుచిత వ్యాఖ్యలు రంగా కిరణ్ ఉద్దేశ్యపూర్వకంగా చేసినవి కావని రాష్ట్రీయ దళిత సమితి నాయకుడు హమారా ప్రసాద్ అనే వ్యక్తి యదార్థానికి అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం జరిగింది అతను రంగా కిరణ్ కు స్నేహితులు కావడం వల్ల రంగా కిరణ్ వాట్సప్ కూడా ఈ పోస్టింగ్ రావడం జరిగింది అప్పుడు అనుకోకుండా రంగా కిరణ్ అనుచరుడు ఈ పోస్టింగ్ ను ఫార్వార్డ్ చేయడం జరిగింది. రంగా కిరణ్ కన్నీటి పర్యంతమై ఈ విషయాలను తెలియజేస్తూ ఏదిఏమైనా అనుకోకుండా జరిగిన ఈ పొరపాటు కు తాను హృదయ పూర్వక క్షమాపణలు కోరుతున్నానని తాను కూడా బిసి కులానికి చెందిన వ్యక్తిని అని బాబాసాహెబ్ అంబేద్కర్ తమకు కూడా ఆరాధ్య దైవమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మహిళలు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల అందరూ కూడా అంబేద్కర్ గారి రాజ్యాంగం పుణ్యమా అంటూ ఈ సమాజంలో సముచితమైన స్థానాన్ని హెూదాను పొందినారు అని బాబాసాహెబ్ నుకొనియాడారు. ఇక ముందు తాను అంబేద్కర్ గారి కి సంబంధించిన అన్ని కార్యక్రమాలలో తనను ఆహ్వానిస్తే తప్పకుండా హాజరై తన వంతు సహకారాన్ని కూడా అందిస్తానని మరొకసారి తనను దళిత సంఘాల నాయకులు అందరూ హృదయపూర్వకంగా క్షమించాలని కన్నీటితో వేడుకున్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ దృష్టాంతం ఎంతో దురదృష్టకరమని రంగా కిరణ్ పశ్చాత్తాపపడి క్షమాపణలు కోరిన కాబట్టి ఈ విషయాన్ని ఇంతటితో వదిలి వేయడం మంచిదని పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం వేరే లేదని ఇతర దళిత సంఘాల నాయకులు కూడా ఈ విషయాన్ని పెద్ద మనసుతో అర్థం చేసుకొని ఈ విషయానికి ఫుల్స్టాప్ పెట్టాలని అందరినీ సవినయంగా కోరుకుంటున్నామని అభ్యర్థించారు ఈ అత్యవసర సమావేశంలో మద్దెల శివ కుమార్ కూనపాటి శ్రీనివాస్ మంద హనుమంతు చంద్రగిరి గోపీచంద్ అర్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని కోలపూడి ధర్మరాజు అంతోటి పాల్ బొంకురి పరమేష్ దుర్గేశ్ కొండ్రు మహేష్ బుస్సీ రఘు అంతోటి రాజు జోసప్ శ్రీకాంత్ పాల్గొన్నారు

# భారతీనగర్ డివిజన్ అభివృద్ధే ధ్యేయం:కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : భారతీనగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టడం జరుగుతుందని సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. హెచ్ ఐ జి కాలనీ లో ఇంజనీరింగ్ అధికారులతో పర్యటిస్తూ 1.20 కోట్ల తో చేపట్టబోయే వాటర్ బాక్స్ డ్రైన్ మ్యాప్ పరిశీలిస్తూ ఏ విధంగా వెయ్యాలో అధికారులకు సూచించారు. అదే విధంగా ఎంఐజి కాలనీ రోడ్డు సమస్య ఉందని తెలిసి అధికారులకు కాలనీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి ఇంటి లోపల నీరు పోకుండా రోడ్డు వేయాలని సూచించారు. డివిజన్ పరిధిలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ సత్యనారాయణ, డి ఈ శిరీష , కాలనీ జనరల్ సెక్రెటరీ అడపా రావు , వైస్ ప్రెసిడెంట్ జి రామ్మోహన్ రావు, నీలకంఠఅప్ప, ఎమ్ ఆర్ రావు, మధుసూదన్ రావు, నాగిరెడ్డి, వార్డు మెంబర్ బూన్ తదితరులు పాల్గొన్నారు.



# అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ నూతి రమేష్ రాజ్ బుధవారం రోజున శంకుస్థపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ప్రతి ఎంపిటిసి పరిధిలో రెండు లక్షలు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నోముల మల్లేష్,ఉపసర్పంచ్ కందుల నరేష్,రేపాక సందీప్ రెడ్డి,వార్డు నెంబర్ గాడిపల్లి సంతోష రమేష్,పాశం సత్తిరెడ్డి,జంగం శంకరయ్య,గాడిపల్లి యాదయ్య,పంతంగి రాజు, కొండం అశ్విన్ కుమార్,నల్లమాస దయాకర్, బాలరాజు,పంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డి, దుబ్బు మహేష్,స్వామి, నర్సింహ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సలహాదారులు, గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు జన్మదినం సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గుడ్ సెపరేట్ డీప్ మరియు డంప్ స్కూల్, తపస్వి ఫౌండేషన్ హెూమ్, షిరిడి సాయి ఓల్డ్ ఏజ్ హెూమ్ లో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల యామిని దివ్య మాట్లాడుతూ.. మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. మిరియాల రాఘవ రావు గారి జన్మదినం సందర్భంగా ఓల్డ్ ఏజ్ హెూమ్ ల లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా సేవ చేయడానికి మా మామయ్య మిరియాల రాఘవరావు గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవున్ని ప్రార్థించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఎవరికి ఏ చిన్న ఆపద ఉన్నా ,మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల సుగుణ, మిరియాల ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు



బాలాపూర్ (ప్రతినిధి) ప్రజా పాలన : మొట్టమొదటిసారిగా దుబ్బాక ఎన్నికల్లో నూతన నాంది పలికి ఎమ్మెల్యే గా గెలిచిన రఘునందన్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి 29 వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవి నాయక్ (దంపతులు) రఘునందన్ రావు నివాసంలో కలిసి కేక్ కట్ చేసి పూల బుగ్గే ఇచ్చి శాలువాలతో సన్మానించి ఇలాంటి జన్మదిన వేడుకలు 100 పుట్టినరోజులు చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ..... బీజేపీ కార్యకర్తలు ఎల్లవేళలా రామదండుల నా వెంబడి ఉన్నంతవరకు అన్యాయాన్ని ఎదిరిస్తూ న్యాయాన్ని నిలబడతానని ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తానని చెప్పారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు యువకులు నన్ను ఆశీర్వదించటానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

**LIFE INSURANCE CORPORATION OF INDIA**

Reg : Master Policy No. 513910

Notice having been given of loss of Master Policy No. 513910 issued to M/S The A P Raja Rajeswari Mahila Coop. Urban Bank Ltd. Ameerpet, Hyderabad by Life Insurance Corporation of India.

Duplicate policy will be issued unless objection is lodged with us within one month from this date.

Place: Hyderabad
Date : 24.03.2021

Sd/
Sr. Divisional Manager
Life Insurance Corporation,
Hyderabad




ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 25, మార్చి 2021

# ఏదీ సహకార సమాఖ్య స్ఫూర్తి?

స్థిరఆస్తుల అమ్మకంపై టీడీఎస్ వసూలు చేయాలన్న ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇది సమాఖ్య స్ఫూర్తికి, రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి వ్యతిరేకమని 2012 ఏప్రిల్ 12న అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోదీ నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు లేఖ రాశారు. ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి ఆరేళ్లయినప్పటికీ నరేంద్రమోదీ ఈ పన్నును ఉపసంహరించుకోలేదు! పైగా ఈ దేశంలోని మధ్యతరగతి పై తక్కువ వడ్డీరేట్ల తగ్గింపు, బ్యాంక్ చార్జీలు, పెట్రోల్, డీజిల్ పై 67 శాతం పైగా సుంకాలు మొదలైన వాటి రూపంలో మోదీ హయాంలో బాదుడు విపరీతంగా పెరిగింది, 2009 జనవరిలో జాతీయ ఇన్వెస్టిగేటివ్ ఏజన్సీ (ఎన్ ఐఏ)ని ఏర్పాటు చేయడం కూడా సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకమని, రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చర్యలు తీసుకోవడానికి ఈ ఏజెన్సీని ఏర్పాటు చేశారని నరేంద్రమోదీ విమర్శించారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అదే ఎన్ఐఏ రాష్ట్రాల్లోకి చొచ్చుకుపోయి క్రియాశీలకంగా పనిచేయడం, భయోత్పాతం కల్పించడం తీవ్రంగా పెరిగిపోయింది. దేశంలో ఎవరినైనా అరెస్టు చేసే అధికారాల్ని బిఎస్ఎఫ్‌కు కల్పించడం, జాతీయ ఉగ్రవాద నిరోధక కేంద్రం (ఎన్ సి టి సి )ని ఏర్పాటు చేయాలనుకోవడం పై కూడా 2012 ఏప్రిల్ లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో నరేంద్రమోదీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 'రాష్ట్రాల్లో సమాంతర రాజ్యం ఏర్పాటు చేయాలనుకుంటున్నారా?' అని ప్రశ్నిస్తూ ఆయన మన్మోహన్ సింగ్‌కు లేఖ కూడా రాశారు. ఇవాళ దేశంలో రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర సంస్థలను ప్రయోగిస్తున్న తీరు మోదీ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోంది. సిబిఐ పనితీరు వివాదాస్పదం కావడంతో కొన్ని రాష్ట్రాలు సిబిఐ విచారణకే అనుమతి నిరాకరించవలసి వచ్చింది. యుపిఏ ప్రభుత్వం మన సమాఖ్య స్ఫూర్తి మూలాల్నే దెబ్బతీస్తోందని నరేంద్రమోదీ 2012లో గుజరాత్‌లో బాబాసాహెబ్ అంబేడ్కర్ 121వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల్ని మునిసిపాలిటీలుగా మారుస్తున్నారని, కేంద్రం కీలక అంశాలపై తమతో చర్చించడంలేదని ఆయన మరో సందర్భంలో ఆరోపించారు. సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింటోందన్న ఆవేదనతో ఆయన అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో కూడా మంతనాలు సాగించారు. ఢిల్లీ సుల్తానులు దేశ సమాఖ్య స్వభావానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఢిల్లీలో ఒకే సుల్తాన్ రాజ్యమేలుతున్నట్లు కనపడుతోంది! 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్రమోదీ పూర్తిగా గతంలో తాను చేసిన వ్యాఖ్యల్ని మరిచిపోయినట్లున్నారు. భారీ మెజారిటీతో అధికారంలోకి రావడంతో ఆయన మొత్తం దేశాన్ని తన నియంత్రణలోకి తీసుకువచ్చేందుకు చేపట్టాల్సిన మార్గాల అన్వేషణలో పడ్డారు. 'ఒకే దేశం- ఒకే సారి ఎన్నికలు, ఒకే మార్కెట్, ఒకే విధమైన చట్టాలు, చివరకు ఒకే పార్టీ, ఒకే వ్యక్తి పాలన' పై ఆయన దృష్టిపడింది, ఈ క్రమంలో ఆయన రాజ్యాంగాన్ని, పార్లమెంటరీ సంప్రదాయాల్ని, ప్రాంతీయ ఆకాంక్షల్ని కూడా పెద్దగా పట్టించుకోవాలనుకున్నట్లు కూడా కనపడడం లేదు. అంతటా ఒకే పార్టీ అధికారంలో ఉండాలన్న లక్ష్యంతో ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను పడగొట్టేందుకు వినూత్న మార్గాలు ఎంచుకున్నారు. రాష్ట్రాల్లో నేతల్ని తమ అదుపులో పెట్టుకునేందుకు సామ దాన దండోపాయాలను ప్రయోగించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన దృష్టిలో మునిసిపాలిటీలకన్నా తక్కువ స్థానానికి దిగజారిపోయాయి. రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో పేర్కొన్న అంశాలపై కూడా రాష్ట్రాల్ని ఏ మాత్రం సంప్రదించకుండా చట్టాలు చేసేందుకు బిజెపి సర్కార్ వెనుకాడడం లేదు. రాష్ట్రాల ప్రయోజనాలను ప్రభావితం చేసే బిల్లులపై సెలెక్ట్ కమిటీలకు నివేదించాలన్న ప్రతిపక్షాల వాదన అరణ్య రోదనగా మారింది. కొన్ని దశాబ్దాలుగా ప్రజల స్వేదంతో ఏర్పడిన ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి అనేక కీలక నిర్ణయాలను ఏకపక్షంగా అమలు చేయడానికి ఏ మాత్రం వెనుకాడడం లేదు. సోమవారం రాజ్యసభలో గనులు, ఖనిజవనరుల సవరణ బిల్లుపై చర్చ జరిగినప్పుడు 14 పార్టీల్లో అన్నాడిఎంకె, బిజూజనతాదళ్ సహా 11 పార్టీలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. గనులపై రాష్ట్రాలకున్న హక్కుల్ని కేంద్రం స్వాధీనం చేసుకుంటూ రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీసే ఈ బిల్లును కనీసం సెలెక్ట్ కమిటీకైనా నివేదించమని కోరాయి. ఈ బిల్లు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట సమయంలో గనులను వేలం వేయకపోతే వేలం వేసే అధికారం కేంద్రానికే లభిస్తుంది. జిల్లా మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు, అధికారాలు, నిధులు కేంద్రమే నిర్ణయిస్తుంది. కాప్టివ్ (స్వంత గనులు) అన్న పదానికే అర్థం లేకుండా చేసింది. 'మేము రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం. ఈ బిల్లు రాష్ట్రాల రాజ్యాంగ హక్కులకు సంబంధించింది. కనుక కనీసం దీన్ని సెలెక్ట్ కమిటీకి నివేదించండి. అక్కడ కూలంకషంగా చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోండి' అని రాజ్యసభలో దాదాపు అన్ని పక్షాల నేతలు కేంద్రాన్ని కోరారు. 'సహకార సమాఖ్య కావాలంటే రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇవ్వాలి కాని ఉన్న అధికారాలను కబళించడం కాదు' అని అన్నాడిఎంకె సభ్యుడు తంబిదురై అన్నారు. కేంద్రం తన వద్ద విశృంఖల అధికారాలు ఉంచుకోవడం సబబు కాదని, దేశ ప్రయోజనాల విషయంలో కేంద్రంతో పాటు రాష్ట్రానికి కూడా బాధ్యత ఉన్నదన్న విషయం మరిచిపోరాదని బిజూ జనతాదళ్ సభ్యుడు సస్మిత్ పాత్రా గుర్తు చేశారు. ఖనిజవనరులనేవి దేశ ప్రజల శాశ్వత ఆస్తులు, వాటిని దేశ ప్రయోజనాలకు సరిగా ఉపయోగపడేలా చూడాలి కాని కొద్ది మంది లాభం కోసం వాటిని తెగనమ్మరాదని,ఆ భూములపై నివసిస్తున్న గిరిజనుల ప్రయోజనాలను ఏ విధంగా పరిరక్షిస్తారని అనేకమంది ప్రశ్నించారు. ఢిల్లీలో కూర్చుని వేల మైళ్ల దూరంలో ఉన్న భూముల్లో గనుల గురించి మీరెలా నిర్ణయిస్తారని టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతకే, కేశవరావు ప్రశ్నించారు. 'మా ప్రభుత్వాలు కూడా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే, మాక్కూడా ప్రజల పట్ల బాధ్యత ఉన్నది. మీరు కేంద్రంలో ఉన్నంత మాత్రాన స్వర్గాన్నుంచి ఊడిపడలేదు' అని కేకే వ్యాఖ్యానించారు. విచిత్రమేమంటే ఇప్పటికే నష్టపరిహారం, ఇతర అంశాలకు సంబంధించి 572 పెండింగ్ కేసులున్నందువల్ల ఈ బిల్లును ప్రవేశపెట్టడం సరైంది కాదని నీతీ ఆయోగ్, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను కూడా కేంద్రం ప్రక్కకు పెట్టింది. గనులు, ఖనిజ వనరుల బిల్లు విషయంలోనే కాదు, బీమా రంగంలో ఎఫ్ డిఐని 74 శాతం మేరకు అనుమతించాలన్న నిర్ణయంపై సెలెక్ట్ కమిటీకి నివేదించాలన్న ప్రతిపక్షాల డిమాండ్ నూ అధికార పక్షం బుట్టదాఖలు చేసింది. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం పనిచేసేందుకు కొంత స్వేచ్ఛ కల్పించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ బెంచ్ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా మళ్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు అధికారాలు అప్పజెబుతూ బిల్లును ఆమోదింపచేసింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఏడు ఎస్‌సి ఉప కులాలను దేవేంద్రకుల వేలలార్ పేరుతో పరిగణించేందుకు బిల్లును రాజ్యసభలో ఆమోదిస్తే ప్రశ్నించే సాహసం కూడా ఎన్నికల కమిషన్‌కు లేకపోయింది! ఇది మన దేశంలో రాజ్యాంగ సంస్థల పనితీరుని స్పష్టం చేస్తోంది,కేంద్ర రాష్ట్ర సంబంధాలను నిర్వచించిన జస్టిస్ సర్కారియా, జస్టిస్ ఎంఎం పూంఛీ సిఫారసుల గురించి ఇవాళ ఎవరూ మాట్లాడడం లేదు. అంతర్ రాష్ట్ర మండలి అనేది అర్థరహితంగా మారింది కేంద్ర రాష్ట్ర వివాదాలను పరిష్కరించే స్వతంత్ర సంస్థ అంటూ లేకుండా పోయింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో పెద్దగా కలుగచేసుకునే అవకాశాలు కనపడడం లేదు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన గ్రాంట్లను కూడా కేంద్రం ఏదో దానం చేస్తున్నట్లుగా భావిస్తోంది. జీఎస్టీ నష్టపరిహారం విషయంలో ఇచ్చిన హామీలను ఉపేక్షించి అప్పులు చేసుకోవడానికి కూడా కేంద్రం విధించిన షరతులకు లోబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీఎస్టీ కౌన్సిల్‌లో కూడా కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే, కేంద్రానికే తుదినిర్ణయాధికారం ఉంటుంది. సిబిఐ అనేది రాజకీయాల మయమై తన విశ్వసనీయత కోల్పోయిందని, కేంద్రం రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఇలాంటి సంస్థల ప్రతిష్టను కాపాడాలని అడ్వాణీ హోంమంత్రిగా ఉన్నప్పుడు ఆ శాఖ కార్యదర్శిగా ఉన్న జికె పిళ్లై అన్నారు. పంటభూములు, గనులు, ఖనిజ వనరులు, ఓడ రేవులు, ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థలు అన్నిటినీ బడా ప్రైవేట్ వ్యాపారులకు ధారా దత్తం చేసి, ప్రత్యర్థులను బలహీనపరిచి, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను నిర్వీర్యం చేసి, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాచి మొత్తం దేశంపై పట్టును నరేంద్రమోదీ తన గుప్పిట్లో ఉంచుకోవాలనుకుంటున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నప్పటికీ ఆయనతో పోరాడేందుకు దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి బలోపేతమయ్యే అవకాశాలు కనుచూపులో కనపడడం లేదు, పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ బిజెపిని అడ్డుకోవడానికి ఇదే ఆఖరి పోరు అన్నట్లుగా పోరాడుతున్నారు, రెండు ఎమ్మెల్సీ స్థానాలను దక్కించుకోవడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. దేశంలో బిజెపియేతర పార్టీలన్నీ ఇదే రకంగా సంఘటితమై సర్వశక్తులు ఒడ్డితే తప్ప మోదీ ని ఢీకొనడం అంత సులభం కాదేమో. చరిత్రలో ఇలాంటి పరిణామాలకు కూడా దృష్టాంతాలు లేకపోలేదు,

# ఉద్యోగ విరమణ వయసు పెంపు సరికాదు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల వయసు 61 సంవత్సరాలకు పెంచడం సరైన నిర్ణయం కాదు. వీలైతే55 సంవత్సరాలకు కుదించాలి. కానీ పెంచాల్సిన అవసరం లేదు. పదవీవిరమణ వయసు 61 సంవత్సరాలకు పెంచడం వల్లనిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయి. నిరుద్యోగ సమస్యలు ఇంకింతకు మరింత పెరుగుతాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్య రాష్ట్రంలో లక్షల్లో ఉన్నారు. ఇది రోజురోజుకు పెరుగుతూనే ఉంది. సాధారణంగా ఏ ఉద్యోగి అయినా50 సంవత్సరాలు లేదా55 సంవత్సరాలు వయస్సు వరకు ఉత్సాహంగా పని చేయగల్గుతాడు. ఆపిదప తాను వయస్సు రీత్యా తాను విశ్రాంతి కొరకు ఎదురు చూస్తుంటారు. ఆసమయంలో అప్పటికే ఆయనకు వృత్తి రీత్యా అలసిపోయి, పైగా వయస్సు మీదపడడంతో ,ఉద్యోగ బాధ్యతలు ఇక చాలనుకొని, విరమణ జరిగితే బాగుండుననీ,విరమణ కోసం నిరుక్షిస్తుంటాడు. విశ్రాంతి కోరుకుంటున్న సమయంలో ఏవ్యక్తి అయినా పని చేయడానికి ఉత్సాహం చూపడు. తగిన రీతిలో విధులు నిర్వర్తించలక పోతడు. పని కల్పించినప్పటికీ ఆవ్యక్తి ద్వారా ఆశించినంత ప్రయోజనం ఉండదు. ఇట్లాంటి నిరుత్సాహ స్థితిలో పని చేయడం వల్ల ప్రభుత్వానికి ప్రజావ్యతిరేకత పెరుగుతుంది. 55 సంవత్సరాలు దాటిన నేటి కాలంలో ప్రతి పౌరునికి ఎన్నోరకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. శరీర అవయవాలు సరిగా పనిచేయకపోవడం, శారీరక, మానసిక బలహీనతలు వంటివి రకరకాల ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఇటువంటి సమయంలో ఉద్యోగ బాధ్యతలు పరిపూర్ణంగా ఎలా నిర్వర్తించగలుగుతాడు. ఒక వ్యక్తి బలంగా, ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నప్పుడు మాత్రమే, తన సమాజానికి సేవ చేయగలుగుతాడు. మేలు చేయగలుగుతాడు. కానీ వయస్సు పై బడిన తర్వాత, విశ్రాంతి కోరుకుంటున్న సమయంలో, శారీరక,ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న సమయంలో తన సమాజానికి ఆశించిన రీతిలో సేవలు అందించలేడు. కావున ఉత్సాహంగా ఉన్నప్పుడే, విశ్రాంతి కొరకు ఎదురుచూస్తున్న సమయంలోనే అతనికి పదవీ విరమణ ఇచ్చి ,ఏర్పడిన ఖాళీని అర్హత గల నిరుద్యోగికి ఇవ్వాలి. ఒకవేళ ప్రభుత్వం వయస్సు పెంచాలని అనుకుంటే మాత్రం ఉద్యోగాల ఎంపికకు కావల్సిన అర్హత వయస్సు పెంచాలి. ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అర్హత వయస్సు ఇప్పుడున్న35-40సంవత్సరాల వయస్సును మరో ఐదు సంవత్సరాలకు పెంచాలి. కానీ వయస్సు మీదపడుతున్న వారికి ఇంకా సమయం పొడిగించడం సరైంది కాదు. ఈ35-40సంవత్సరాల వయస్సు దాటిన నిరుద్యోగులు ,ఉద్యోగం పొందలేమని ,అవకాశం రాలేదని ఎంతో మంది తమ ఆశయాలను చంపుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగం పై ఇన్నిరోజులు పెట్టుకున్న తమ ఆశలు ఆవిరైనవని దీనస్థితిలో కాలం వెళ్ళదీస్తున్నారు. ఇదంతటికీ కారణం ప్రభుత్వం ఎప్పటి ఖాళీలను అప్పడే భర్తీ చేయకుండా కాలయాపన చేయడం వల్లనే నిరుద్యోగుల వయస్సు దాటి పోతున్నది. నిరుద్యోగ తీవ్రత పెరిగిపోతున్నది. ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోకుండా నిట్టనిలువునా ముంచుతున్నరు. నిరుద్యోగుల ఆశలకు గండి కొడుతూ, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుంది. ఉద్యోగ విరమణ వయస్సు పెంపు అనేది నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతుంది. నిరుద్యోగుల వెతలు దృష్టిలో పెట్టుకుని, ఉద్యోగుల వయోభారాన్ని దృష్టిలో పెట్టుకుని, పదవీవిరమణ వయస్సు55 సంవత్సరాలకు కుదించి ,ఉద్యోగ అర్హత వయస్సు 5సంవత్సరాలు పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

**మానని వెంకటయ్య**
**(ఉస్మానియా తెలుగు రచయితల సంఘం సభ్యుడు)**
**9000097365**

## మహిళ

తొలి కోడి కూతతో నిద్రలేచి
చీపురతో పరిసరాలను శుభ్రపరిచి
కళ్ళాపితో వాకిళ్ళను పావనం చేసి
అందమైన రంగవల్లికలు అందులో వేసి
శుభోదయానికి స్వాగతం పలుకును మహిళ..!!
పొద్దుపొడుపును చూసుకుంటూ..
దినచర్య ను నెమరువేసుకుంటూ..
పాక శాల వైపుకు అడుగులు వేస్తూ..
ఆకలిని తీర్చే ఫలహారాలు చేయును
అందరి ఆకలిని తీర్చును మహిళ ..!!
పిల్లల సేవలో మురియుచూ..
పతి సేవలో నిమగ్నమవుచూ..
పెద్ద వారికి సపర్యలు చేయుచూ..
కుటుంబ భాధ్యతలో నలుగుచూ..
సంసార సాగరాన్ని ఈదును మహిళ ..!!
అవని పై ఆది శక్తి గా మారీ..
ఆడదిగా అందరికీ ఆధారమై..
ఓపికగా అన్నింటినీ బరించే మగువ
సహనం నసిస్తే చూపించును తెగువ
అబల నుండి సబలగా ఎదిగిన మహిళ..!!
వీర నారీ అయ్యేను మహిళ
అంతరిక్షం లో పయనించే మహిళ
అందమైన అపరంజి బొమ్మ ఈ మహిళ
అన్నింటినీ అందిపుచ్చుకునే నేటి మహిళ
మహిలో సృష్టించే శక్తి కలదీ మహిళ..!!
చెల్లిగా అందరితో ప్రేమించబడి
అక్కగా,అత్తగా గౌరవవించబడి
అమ్మగా,అమ్మమ్మ,నాన్నమ్మగా పూజింపబడి
మహిళగాను,మగువగాను కీర్తింపబడి
అందరినీ సృష్టించే అమ్మ ఈ మహిళ..!!!

**యం. తారాసింగ్.**
**నాగర్ కర్నూల్.**

# కల్లుగీతన్నల ఆవేదన ప్రభుత్వం కి పట్టదా..?



తెలంగాణరాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల కులాల్లో అత్యధిక జనాభాశాతం కలిగినది గౌడకులం. జనాభా ప్రాతిపదికన గమనించిన కూడా వెనకబడినతరగతులలో గౌడులు ముందువరుసలోనే ఉన్నారు. గౌడుల జీవనప్రయాణంలో బతుకుపోరాటంలో తమకు తామే సాటి. తమ ప్రాణాలను సైతం అరచేతిలో పెట్టుకొని,అడుగడుగున ఆపదల నడుమ కుటుంబ బాధ్యతలను అనునిత్యం నెమరేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలను తమ సామర్థ్యం మేరకు ఆదరిస్తూ కల్లు గీసి జీవనం సాగిస్తున్నారు. కానీ గడిచిన సంవత్సరాల క్రిత కాలంలో గౌడ కులస్థుల జీవన పోరాటం దయనీయంగా మారింది. గీతవృత్తిని నమ్ముకున్న వారి జీవితాలు చిన్న భిన్నంగా తయారు అయ్యాయి. దానికి కారణం రాష్ట్ర రాజధాని ప్రాంతం మొదలుకొని ,మారుమూల పల్లెల వరకూ జోరుగా సాగుతున్నా మద్యం సరఫరా,మద్యం విక్రయాలు గీతకార్మికులలకు ఊపిరి ఆడకుండాపోయింది. పాలకులు ప్రభుత్వ ఆదాయమే పరమావధిగా బలహీన వర్గం అయి రెక్కడితే గానీడొక్కడాని గీతకార్మికుల నడి విరుస్తున్నారు. పాలకుల స్వార్థపూరిత ఆలోచనాలతో కల్లుగీత పరిశ్రమకు క్రమేపి ఉనికి లేకుండా చేస్తున్నారు. సమయనుకూలంగా పేరుకు కల్లు దూకాణాల ప్రారంభం,ప్రమాదభీమాలు, ఎక్స్గ్రేషియాలు, భవన్ లు, సబ్సిడీలు ఇలా ఎన్నో కాకమ్మకథలు చెప్తూ అమాయకపు గౌడన్నలకు తీరాని అన్యాయం చేస్తున్నారు. గద్దెనెక్కిన పెద్దలు మోసపూరిత మాటలతో,హామీలతో గౌడ జాతిని అయోమయానికి గురిచేస్తూ పూటగడుపుతున్నారు. రాష్ట్రంలో కేవలం ఎన్నికల సమయంలో కుల సమీకరణాలు,సమ్మేళనాలలో భాగంగా ఓట్లు ,సీట్లు లక్ష్యంగా గౌడ కులాన్ని తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. పాలకుల మేధావులు గౌడకులసంఘాల పెద్దలను ఆశ్రయించి,వారిని ప్రలోభాలకు గురిచేసి ప్రసన్నం చేసుకొని భారీ ఎత్తున సమావేశాలు నిర్వహించి ,నివ్వేరపోయే పత్రికప్రకటనలు చేస్తూ గౌడజాతిని,వృత్తిని నిర్వీర్యం చేస్తున్నారు. గౌడజాతిలో ఉన్న కొంతమందికి పదవుల ఏర వేసి,జాతిసంక్షేమం అనే ఆశ చూపి తమ బానిసలుగా మార్చుకోని గౌడ సంఘాలన్నింటిని తోలు బొమ్మలుగా చేసుకోని ఆడుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో పాలకులు జీహెచ్ఎమ్సీ ఎన్నికలలో కేవలం 18 మందికి మాత్రమే అవకాశం కల్పించడం శోచనీయం. పాలనపరమైన పలుశాఖలలో,ఉన్నతమైన పదవులలో,శాఖలలో గౌడజాతికి ఎల్లప్పుడూ మొండిచేయి చూపుతూ మొక్కుబడిగా ఎవరికో ఒకరికి పదవులు కట్టబెట్టి నామమత్రావు సంతోషపెట్టి వెనుకంజ ఉంచుతున్నారు. ఈ తరుణంలో యువత్తు గౌడ జాతిఅంత సంఘటితం అయి దాదాపు 300 సంవత్సరాల క్రితం ఒక సామాన్య గీతవృత్తిని చేసుకూని జీవనం కొనసాగించిన వ్యక్తి గోల్కొండ కోటను పాలించిన సర్థార్ సర్వాయి పాపన్నగౌడ్ మాహరాజ్ ఆత్మవిశ్వాసాన్ని, పోరాటపటిమనుఆదర్శంగా తీసుకోవాలి. ఆ మాహావీరుని మేధాశక్తి,వ్యూహాత్మకతతో ఆనాటి గోల్కొండ పాలకుల గుండెల్లో గుబులు పుట్టించిన ధైర్యసాహసాలను అనునిత్యం స్మరిస్తూ జాతి రక్షణకు,గీతవృత్తిపరిరక్షణ కై ఏకం కావాలి. గౌడజాతి ఆణిముత్యాలు అయిన బత్తిని మొంగిలయ్యగౌడ్, దేశిని చిన్నమల్లయ్యగౌడ్, మిద్దె రాములుగౌడ్,ధర్మంబిక్షంగౌడ్ లాంటి మహనీయుల అడుగుజాడల్లో నడస్తూ వారి ఆశయాల సాధనకై నడుం బిగించాలి. పాలకుల మోసపోరిత మాటలను, హామీలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పూర్తి స్థాయిలో ఒక సిద్ధాంతపరమైన ఆలోచనాల కార్యచరణతో ముందుకెళ్లాలి. సంఘాలు ఎన్ని ఉన్న సంఘటితమే ఆయుధంగా, ఐక్యతే అస్త్రంగా,నిస్వార్థ నాయకత్వ లక్షణాలే గౌడజాతి ఆస్తిగా సమిష్టి పోరాటాలతో హక్కులను సాధించుకోవాలి.

**రావుల రాజేశం,**
**కరీంనగర్**
**జిల్లా. 9848811424.**

## దంతవైద్యశాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రావణి



జగిత్యాల, మర్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాలలోనిగొల్లపెల్లి రోడ్ లో నూతనంగా సత్య ముల్టిస్పెషలిటీ దంత వైద్యశాలను మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముస్కు నారాయణ రెడ్డి అల్లే గంగసాగర్ హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కంజర్ల కృష్ణమూర్తి చారిని సన్మానించిన క్రాంతి యూత్ అసోసియేషన్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ శ్రీ మహంకాళి విశ్వకర్మ సంఘం రామచంద్రపురం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రామచంద్రాపురం క్రాంతి యూత్ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఇదే ఐకమత్యంతో ఉండాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉ ఒటుందని హామీ ఇచ్చారు. సన్మానించిన వారిలో జైపాల్, రవి, సిద్దన్న చారి, పండరి చారి, సంగమేశ్వర్ చారి, శ్రీనివాస్ చారి ,రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మ చారి తదితరులు కంజర్ల కృష్ణమూర్తి చారి గారిని ఘనంగా సన్మానించారు.

## నిరుపేద చిన్నారిని ఆదుకోండి



వెల్గటూర్, మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవుపేట గ్రామములోని ఓ పేద కుటుంబానికి అనుకోని ఆపద వచ్చింది. చెన్న శ్రీనివాస్ అను అతనికి 6 రోజుల క్రితం జగిత్యాల సివిల్ హాస్పిటల్ లో బాబు జన్మించాడు. అయితే అత్యవసరంగా బాబుకు గుండె కు సంబంధించి చికిత్స చేయాల్సి ఉంటుందని, దానికి దాదాపు 6 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అసలే రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నా మేము ఇంత ఖర్చు ఎలా భరించగలం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయగలరని వేడుకుంటున్నారు.దాతలు సహాయం అందించాల్సి నెంబర్లను గూగుల్ పే 7675053742, ఫోన్ పే 9912840662, అకౌంట్ నంబర్ 38568076392 ఐ.ఎఫ్.ఎస్.సి.ఎస్.బి.ఐ.ఎన్.ఒ.ఒ.20604 పేరు చిన్న శ్రీనివాస్ తండ్రి వెంకటేష్ ఈ నెంబర్ కు దయచేసి ఆర్థిక సహాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోషణ పక్షంలోభాగంగా యోగ పౌష్టికాహారం అవగాహన ర్యాలీ ?

గొల్లపల్లి, మార్చి 24 (ప్రజపాలన ప్రతినిధి) : గొల్లపల్లి మండలం తిరుమలపురం(పీడీ) గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ పక్వాడా పక్షములో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భిణీలు బాలింతలు ఎదిగే పిల్లలు యుక్త వయస్సు యువతి యువకులకు యోగ ధ్యానం వాకింగ్ అభ్యాసన ప్రయోజనాలు వివరించి. ప్రతి ఇంటి ఆవరణ పరిసరాల్లో పరిశుభ్రత కల్గివుండాలి ఆడ మగ తేడా లేకుండా ఐరన్ తోకూడిన ఆహారం బెల్లం పల్లిలు పాలు గోరువెచ్చని నీరు తాజా ఆకుకూరలు కూరగాయలు పండ్లు పోషకహారాలుతప్పని సరి తినాలి ప్రతి సంధ్భంలో?చేతులు సబ్బు లేదా సానిటైజర్ చే శుభ్రం చేసుకుంటు తగు జాగ్రత్తలు తీసుకుంటూ విధిగా మస్కు ధరించి కోవిడ్-19 నిబంధనలు అందరూ పాటిం చాలని అవగాహన కల్పించారూ. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ చిలుకమ్మ అంగన్వాడి టీచరులు లాల్బీ లలిత హరిత ఆయాలు రాజవ్వ రజిత రమ్యశ్రీ ఆశ వర్కర్లు వసంత మంగ ఉమ పిల్లలు తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎంటీఎస్ రైలును వికారాబాద్ వరకు విస్తరించండి

## చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజీత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 ( ప్రజా పాలన ) : ఎంఎంటీఎస్ రైలును వికారాబాద్ వరకు విస్తరించేలా కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని చేవెళ్ళ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి తెలిపారు. బుధవారం లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభాపతి మిథున్ రెడ్డి ద్వారా సంబంధిత రైల్వే మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజానీకానికి రవాణా వ్యవస్థ చాలా కీలకమైందని పేర్కొన్నారు. ప్రాజెక్టులో పేర్కొన్న విధంగా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ లను అనుసంధానం చేసే ప్రక్రియ మధ్యలో ఆగిపోయిందని గుర్తు చేశారు. ఈ మూడు కలిస్తేనే భాగ్యనగరాన్ని హైటెక్ సిటీ అంటారని వ్యాఖ్యానించారు. ఫేస్-1 మాత్రమే పూర్తి చేశారని మిగతా ఫేస్ పనులు పూర్తి కాలేదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ తరపున తక్షణమే స్పందించి పరిష్కరించాలని అడిగారు. దాంతోపాటు, ఎంఎంటీఎస్ రైళ్ళను కేంద్రం ప్రయివేటు సంస్థలకు అప్పగించే అవకాశం ఉందా అని ప్రశ్నించారు. ఒకవేళ అప్పగించాలనుకుంటే అందుకు గల ప్రధాన కారణాలు ఏంటీ? దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే) కింద పని చేస్తున్న ఎంఎంటీఎస్ రైల్వేలను ప్రయివేటు, కార్పొరేటు వ్యక్తులకు అప్పగించే చర్యలు చేస్తున్నారా? అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని అడిగారు. ఎంఎంటీఎస్ లను ప్రయివేటు శక్తులకు ఇవ్వాలనుకుంటే ఈ నిర్ణయంతో వచ్చే లాభ, నష్టాలను పూర్తి వివరాలతో తెలిపండని విజ్ఞప్తి చేశారు. ఎంఎంటీఎస్ సేవలను వికారాబాద్ వరకు పొడగించే చర్యలు ఎంతవరకు వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. రైల్వే శాఖ తరపున ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, వికారాబాద్ వరకు పొడిగించే ఎంఎంటీఎస్ రైల్వే లైన్లో అన్ని ప్రదేశాల్లో స్టేషన్ల నిర్మాణానికి భూమి వెసులుబాటు ఉందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తే తమ మీద అధిక భారం వస్తుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమాధానం ఇచ్చారు.

## సిద్దిపేటలో మొదలవనున్న మున్సిపల్ ఎన్నికల సందడి

### ఏప్రిల్ 15తో ముగియనున్న పాలకవర్గం గడువు

### అధికారపార్టీకి ఈసారి కొంత గడ్డుపరిస్థితి ఎదురయ్యే అవకాశం



సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి): సిద్దిపేట మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ఏప్రిల్ 15తో ముగుస్తుండడంతో ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమీషన్ సమాయాత్తవవుతున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో వరంగల్, ఖమ్మం మున్సిపాలిటీ ల గడువు ఇప్పటికే ముగియగా సిద్దిపేటకు ఏప్రిల్ 15 తో ముగుస్తుంది, వీటితో పాటు నూతనంగా ఏర్పడిన మిర్యాలగూడ మున్సిపాలిటీ కి కూడా మొదటి సారి ఎన్నికలు జరగనున్నాయి. ఐతే గత సిద్దిపేట మున్సిపాలిటీ ఎన్నికలకు త్వరలో జరగబోయే ఎన్నికలకు తేడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు నిస్తేజంగా ఉండగా ఈసారి అధికార టి ఆర్ ఎస్ కు కొంత ప్రతికూల పవనాలు వీచే అవకాశం మెండుగా కనిపిస్తుంది. సిద్దిపేట మున్సిపాలిటీలో బీజేపీ మునుపటి కంటే బాగా బలపడగా,కాంగ్రెస్ సంస్థాగతంగా బలంగానే ఉన్న నాయకుల లేమి,ఉన్న నాయకుల మధ్య సమిష్టి తత్వం కొరవడడం ఆపార్టీకి ఇబ్బందిగా మారింది.అధికార పార్టీకి మంత్రి హరీష్ రావే కర్త,కర్మ,క్రియగా ఉండగా,కాంగ్రెస్ పార్టీకి సంస్థాగత బలం,బీజేపీ పార్టీకి యువత పెద్ద ఎత్తున అండగా ఉండబోతున్నట్లు స్థానికులు ముచ్చటించుకుంటున్నారు. ఏదేమైనా ఈసారి సిద్దిపేట మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా మారబోతున్నాయనటంలో సందేహం లేదు అనుకుంటున్నారు స్థానిక ప్రజానీకం.

## వేసవి కాలంలో మొక్కలకు నీరుపోసి సంరక్షించాలి

### పల్లె ప్రగతి పనులు సకాలంలో పూర్తి చేయాలి - జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, మర్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతనలో జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో అభివృద్ధపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లెప్రగతి కార్యక్రమము ద్వారా గ్రామాలు పరిశుభ్రత పచ్చదనంతో కళకళ లాడాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ప్రతి గ్రామములో పల్లె ప్రగతి కార్యక్రమములు నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగ వుండే విదంగా గ్రామాలను సందర్శించి గ్రామ మండల స్థాయిలోని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో నిర్ణీత కాలములో పూర్తి అయేవిదంగా తగు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సూచించారు. నర్సరీలలో అన్ని రకాల మొక్కలను నీడనిచ్చే మొక్క లు పూల మొక్కలు ఔషదం (హెర్బ ల్) మొక్కలను పెంచి రాబోయే హరితాహారం కార్యక్రమములో నాటే విధముగా చెట్లను అందు బాటులో ఉంచాలని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని మొక్కలను సంరక్షించుటకు అధికారులు దృష్టి పెట్టాలని తెలియజేశారు. జిల్లాలో వైకుంఠ దామము ప్రగతి దశలో ఉన్న వాటిని ఏప్రిల్ 15 2021 లోగా పూర్తి చేయాలని వసంత కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్ శ్రీలత ఎంపీడీఓలు అధికారులు పాల్గొన్నారు.

## టీ బి, క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో బుధవారం టీబీ నిర్మూలన అవగాహన సదస్సు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబి. ఓడిపోతుంది భారత్ గెలుస్తుంది,అవగాహనను మించిన వైద్యం లేదని, టీ బీ, క్షయ వ్యాధిపట్ల అవగాహన పెంచుకుని 2025 కల్లా టీ.బి.ని ఓడించి,భారత్ ని గెలిపించి దేశంలో టీ.బి.జాడే లేకుండా నిర్మూలిద్దామని వేములకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆరోగ్య పర్యవేక్షకుడు నాశబోయిన నరసింహ అన్నారు.రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం,బరువు బాగాతగ్గడం,మెడపై వాచినగడ్డలు లేదాగ్రంధులు, మొదలైనవి టీ బి లక్షణాలుగా గుర్తించాలనీ,తెమడపరీక్ష,ఎక్స్ రే ద్వారా టీ.బి.నిర్ధారించవచ్చున్నారు. టీ.బి.రోగి దగ్గినప్పుడు,తుమ్మినప్పుడు టీబి క్రీములు సన్నని తుంపర్ల ద్వారా గాలిలోకి వ్యాపించి,ఆరోగ్యవంతులు ఈ గాలి పీల్చినపు డు వారికి ఈవ్యాధి సోకే అవకాశం ఉందన్నారు.టీబి నిర్ధారణ పరీక్షలు మరియు మందులు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పూర్తిగా ఉచితంగా లభిస్తాయన్నారు. వీలైనంత త్వరగా టీ.బి.ని గుర్తించి క్రమంతప్పకుండా డాట్స్ చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చన్నారు. భారత్ లోప్రతి దినం సుమారు ఆరు వేలమందికి పైగా టీబి.బారిన పడుతున్నారని సుమారు 600 మందికి పైగా చనిపోతున్నారనీ,ప్రతి ఐదు నిమిషాలకు ఇద్దరూ టీబి.కి బలైపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మంచికంటి జానకి రాములు, ఎ.సాలమ్మ,ఆశా కార్యకర్తలు లక్ష్మి,నమ్రత,లక్ష్మినరసమ్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

## నర్సాపురం రవీందర్ కు జాతీయ సేవారత్న అవార్డు



గొల్లపల్లి, మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన రవీందర్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నర్సాపురం రవీందర్ కు వారి సంస్థ ఆధ్వర్యంలో చేసినా అనేక సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి? హైదరా బాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారంరోజున వల్లూరి పౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవ రత్న అవార్డును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మిత్రులు శ్రేయోభిలాషులు కనుకుంట్ల మహిపాల్ రెడ్డి కచ్చు కొమురయ్య గడ్డం శ్రీనివాస్ సజ్జనపు అశోక్ భోధనపు శ్రీనివాస్ అంకం భూమయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపుతు హర్షం వ్యక్తం చేశారు.

## పంచముఖ హనుమాన్ ఆలయంలో తృతీయ వార్షికోత్సవాలు



బాలాపూర్,మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి: దిగ్విజయంగా పంచముఖ హనుమాన్ ఆలయ తృతీయ వార్షికోత్సవం పూజలో కార్పొరేషన్ కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్ దంపతులు, కో ఆప్షన్ సభ్యులు గుర్రం ప్రసన్న వెంకట్ రెడ్డి హాజరయ్యారు.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనిలయా టౌన్షిప్ కాలనిలలో వెలిసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో గణపతి, శివుడు, ఆంజనేయ స్వామికి అభిషేకం, పూజ, హెూంమం భక్తితో స్తుతించారు. అనంతరం మణికంఠ భక్త మండలి నాదర్ గుల్ వారి చేత భజనలు, సాయంత్రం స్వామివారి ఊరేగింపు కోలాటం, భజనలు, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్ దంపతులు, కో ఆప్షన్ సభ్యురాలు గుర్రం ప్రసన్న వెంకట్ రెడ్డి, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు పెద్ద ఎత్తున భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర టీబీ యూనిట్ కి బెస్ట్ అవార్డ్స్

మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధిఈ రోజు ప్రపంచ క్షయవ్యాది దినోత్సవం సందర్భంగా మధిర టీబీ యూనిట్ బృందానికి ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా టీబీ నివారణ సంస్థ ద్వారా ఖమ్మం %జవీనూ% ఛాంబర్ లో బెస్ట్ టీబీయూనిట్ మెడికల్ ఆఫీసర్ గా వెంకటేష్ మాటూరుపేట,మధిర మండల్ బెస్ట్ టీబీ నోడల్ పర్సన్ గా లంకా కొండయ్య,మధిర టీబీ యూనిట్ బెస్ట్ అనురాధ,బెస్ట్ ల్యాబ్ సూపర్ వైజర్ గా శివ,బెస్ట్ ఆశగా ఇరుగు యశోధకి మాలతీ, వరికూటి సుబ్బారావు చేతులు మీదగా షీల్డ్, ప్రశంస పత్రాలు అందు కున్నారు. టీబీ రహిత సమాజం కోసం కృషి చేస్తున్న మధిర టీబీ బృందంకు పలువురు మధిర ప్రాంత ప్రజలు అభినందనలు తెలియ జేశారు. అదే విధంగాటీబీ వ్యాదిపై "నేషనల్ లెవెల్ కళాజాతా" ద్వారా ఖమ్మం జిల్లాకు గుర్తింపు తెచ్చిన కొండయ్య బృందంను జిల్లా వైద్యాధికారిణితో పాటు జిల్లా ప్రోగ్రాం అధికారులు వైద్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# ఆరోగ్యవంతులే దేశానికి రక్షణ కవచం

## జిల్లా కలెక్టర్ పాసుమి బసు




కడప జిల్లా ప్రతినిధి మార్చి 24 ( ప్రజాపాలన ) : దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి ఆగష్టు, 2022 నాటికి 75 వసంతాలు పూర్తి కావస్తున్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 75 వారాలపాటు అమృత్ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పాసుమి బసు తెలియజేశారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మొదటి వారంలో భాగంగా ఎన్నెపల్లి నుండి జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం వరకు 2 కిలో మీటర్ల ఫ్రీడమ్ రన్ నిర్వహించడం జరిగినది. ఇందులో జిల్లా కలెక్టర్, జిల్లా %ూ%, జిల్లా అదనపు కలెక్టర్, ఏఎస్పిలు పాల్గొని జెండా ఊపి ఫ్రీడమ్ రన్ ను ప్రార్సంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం జిల్లాలో అజాదీకె అమృత్ మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం పాటు ప్రతి వారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆగష్టు, 2022 వరకు అన్ని శాఖల అధికారులు దేశ అభివృద్ధిలో భాగంగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కోవిడ్ మహమ్మారి వచ్చి నేటికి సంవత్సరం అయ్యిందని, ఇట్టి కాలంలో వివిధ శాఖల అధికారులు లాక్ డౌన్ సమయంలో మంచి సేవలు అందించారని, ప్రజలు కూడా పూర్తి సహకారం అందించారని అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పిఎం.నారాయణ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్నందున 75 వరాల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని తెలిపారు. యువత అందరు ఆరోగ్యంగా ఉంటే దేశానికి మంచి సేవలు అందించ గలుగుతారని తెలిపారు. దేశ అభివృద్ధి కొసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. రెవిన్యూ, పోలీస్ శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులు రన్ లో పాల్గొన్నందుకు ధన్యవాదములు తెలిపారు. పరుగులో మొదటి, రెండవ, మూడవ స్థానంలో వచ్చిన వారికి కలెక్టర్ మేమేంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, అడిషనల్ ఎస్పి ఎంఏ రషీద్, ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, డివైఎస్ఓ హన్మంత్ రావు, డిటిడిఓ కోటాజి, డిఏఓ గోపాల్, ఏఓ హరిత, కలెక్టర్ తహసీల్దార్ సుధా, ఈడిఎస్సి కార్పొరేషన్ బాబు మోజెస్ , మున్సిపల్ కమీషనర్ భోగేశ్వర్లు, చిగుళ్లపల్లి రమేష్, కౌన్సిలర్ లు, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

వెల్గటూర్, మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం గుల్లకోట ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు బి.పూజిత, ఏ.నవ్య ,వి.గాయత్రి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పి.ఈ.టి జి. శ్రీను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఈ నెల 10వ తేదీన ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సెలక్షన్ లో జూనియర్స్ బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. వీరు ఈనెల 25 నుండి 27 వరకు మహబూబ్ నగర్ లో జరిగే బోయే రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల విభాగంలో పాల్గొంటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. శారద, ఎస్.ఎం.సి చైర్మన్ కాటు ఎలిష, సర్పంచ్ స్వరూప తిరుపతి గౌడ్,ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎం.పీ.టీ.సీ గొల్లపల్లి శ్రీజ మల్లేష్ గౌడ్, తె.రా.స మండల శాఖ ప్రధాన కార్యదర్శి సింహాచలం జగన్ టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు ,సీనియర్ క్రీడాకారులు భాష మహేష్, జైనాపురం సాయి, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణ్ అభినందించారు.

# అధికారకంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లో భాజపా ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్





బాలాపూర్, మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి: మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భాజపా పార్టీ నుంచి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి వి నియమించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలు సమక్షంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి 25 వ డివిజన్ కార్పొరేటర్ కీసర గోవర్ధన్ రెడ్డి ని బిజెపి నేతల కార్యకర్తల మధ్య ఫ్లోర్ లీడర్ గా నియమించడం జరిగిందని అధ్యక్షులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు. నూతనంగా ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ........ బిజెపి పార్టీ సిద్ధాంత ఆదర్శాలకు నీతి , నిజాయితీ, నిబద్ధత క్రమశిక్షణ చిత్తశుద్ధితో నిస్వార్థంగా వ్యవహరిస్తానని ప్రతి ఒక్కరికి అదేవిధంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కులాలకు మతాలకు వర్గాలకు అతీతంగా సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు గుర్తించి ఉద్యమాలు చేపట్టడం బిజెపి పార్టీ ని బలోపేతానికి పటిష్టం పరిచి అన్ని వర్గాల లో భాజపా పార్టీని ముందుకు తీసుకెళ్లే విధంగా కేంద్రం ప్రభుత్వ పథకాలను ప్రజలలోనికి చేరే విధంగా ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్తాను అన్నారు. పెద్దలు నా మీద పెట్టుకున్న నమ్మకంతో బాధ్యత అప్పజెప్పిన నమ్మకాన్ని విశ్వాసాన్ని వృధా చెయ్యనని హామీ ఇచ్చారు. నన్ను నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటారని అన్నారు. అధికారకంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. సుమన్ రావు కు అదేవిధంగా మేయర్ కు ఫోటో కాల్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సింగిల్విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మ, మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత , బిజెపి సీనియర్ కార్యకర్తలు బిజెపి నేతలు, సబిత రాజశేఖర్ రెడ్డి కార్పొరేషన్ కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, నీలా రవి నాయక్, భీమ్ రాజ్, కరుణానిధి, శ్రావణ్ కుమార్, నరసింహ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలు ముందస్తుగా అరెస్ట్



బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన : అసెంబ్లీ ముట్టడి ఈ సందర్బంగా ముందస్తుగా మీర్ పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ నేతలను అరెస్టు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నేతలను ముందస్తుగా మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పోలీసులు అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం ఉన్న కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్లు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ..... కరోనా వైరస్ మహమ్మారి వ్యాధి విజృంభిస్తున్న ఈ సమయంలో ఇంట్లో ఉన్న నాయకులను హౌస్ అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించడం ఎంతవరకు సమంజనమని ప్రశ్నించారు...? ఈ కార్యక్రమంలో బి గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జీ. రవీందర్ రెడ్డి, ధరావత్ స్వామి నాయక్, నక్కల బాలకృష్ణ గౌడ్,బావోజు సిద్దేశ్వర్ చారి, గడ్డం శంకర్, గిరి, రాజేందర్, సోమ పురం అంజి, కే. చందు, కే. వంశీ, అరెస్ట్ అయిన వాళ్ళ స్టేషన్ లో ఉన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## నేడు జరగనున్న బందుకు మధిర పట్టణ కాంగ్రెస్ నాయకుల సంఘీభావం



మధిర, మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలందరూ సహకరించాలని అని విజ్ఞప్తి చేస్తున్నాం.పట్టణ అఖిల పక్ష నాయకుల సమావేశంలో కనపడని మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రమణ గుప్తాసిపిఐ పట్టణ బాధ్యులుగా బెజవాడ రవిబాబుసిపిఎం పట్టణ బాధ్యులుగా శీలం నరసింహారావుటిడిపి పట్టణ అధ్యక్షుడిగా మల్లాది హనుమంతరావుకాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎక్కడమధిర పట్టణంలో జరుగు బందుకు మండల కాంగ్రెస్ కు సంబంధం ఏమిటి?కొందరు ఏకపక్ష నిర్ణయం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టంలి26 తారీకు జరగనున్న బందుకు మధిర పట్టణానికి సంబంధించినవి.

అఖిలపక్ష సమావేశంలో లేని పట్టణ అధ్యక్షుడు

మధిర పట్టణ అధ్యక్షులు అందుబాటులో లేని పక్షంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు కి సమాచారం ఇవ్వకుండా సమావేశం జరగడానికి గల కారణం ఏమిటి?పట్టణ అధ్యక్షుడు పాల్గొని లేని సమయంలో మిగిలిన పట్టణ బాధ్యులైన

కాంగ్రెస్ బిసి సెల్ఎస్సీ సెల్, కిసాన్ సెల్,

ఐ ఎన్ టి యు సి, ఎస్ టి సెల్, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకులు గానీ డివిజన్ అధ్యక్షులు గాని సమాచారం ఇవ్వకపోవడం శోచనీయం.

ఒంటెద్దు పోకడలు కాంగ్రెస్ పార్టీకి నష్టం

మధిర పట్టణ కాంగ్రెస్ లోని అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షులు 26 తారీకు బందుకు దూరంగా ఉండాలని నిర్ణయం

పట్టణంలో జరిగే కార్యక్రమాల్లో మండల నాయకులు పాత్ర ఏమిటి26వ తారీఖున తలపెట్టిన బందుకు సంఘీభావం తెలియ చేస్తాము కానీ బంర్యక్రమంలోఆత్మాభిమానాన్ని చంపుకొనిలి పాల్గొన లేమమధిర పట్టణ కాంగ్రెస్‌లి అనుబంధ సంఘాల అధ్యక్షులు డివిజన్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు




## ఘనంగా క్షయ వ్యాధిపై ప్రదర్శన

మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి: మధిర ప్రభుత్వహాస్పిటల్ నందు ప్రపంచ టీబీ డే సందర్బంగా ఇంచార్జి వైద్యాధికారిణి పుష్పలత, దెందుకూరు మరియు సివిల్ హాస్పిటల్మధిర వైద్యులు కనకపూడి అనిల్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో టీబీ ఛార్ట్స్ సంపూర్ణ అవగాహన నిమిత్తం చేపట్టారు. మరియు ప్రతి పారా మెడికల్ సిబ్బంది టీబీ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు పారామెడికల్ సిబ్బంది, మధిర సివిల్ హాస్పిటల్ సిబ్బంది, మధిర టీబీ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ రోడ్డున పడనున్న ప్రైవేటు ఉపాధ్యాయులు



మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి మడుపల్లి లక్ష్మణ్ %ూ×ూఖీ% ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గత9నెలలుగా పాఠశాలలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయివేటు ఉపాధ్యాయులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తమ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రయివేటు టీచర్ల ఓట్ల కోసం తమ అవసరాల దృష్ట్యా పాఠశాలలు ప్రారంభం అనే తీపి కబురుతో ఆశ పెట్టి.ఈ నెల 27 నుండి డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు ఉండగా హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులు హాస్టల్ బంద్ అని అర్ధాంతరంగా హాస్టల్ ఖాళీ చేస్తున్నారని విద్యార్థుల పరిస్థితి ఏంటనితీరా ఎన్నికలు అయిపోయిన తరువాత మళ్ళీ ప్రైవేటు ఉపాధ్యాయులను రోడ్ల మీదకు ఈడుస్తున్నారు.అసలు రాష్ట్ర ప్రభుత్వ సమావేశాలకు,ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశాలకు, టిఆర్ఎస్ పార్టీలో చేరికలకు, అధికారపార్టీ ప్రచారాలకు అన్ని విధాలుగా రాని కరోనా కేసులు కేవలం పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే రావడం ఏంటో ఆ పరమాత్మునికే తెలియాలి.ఏది ఏమైనా ప్రైవేట్ ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏంటో మరోసారి నిరూపితమైంది.

## యోగా కార్యక్రమాలు




మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి: మధిర ఐ సి డి ఎస్ మధిర వన్ సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా యోగా కార్యక్రమాలు ఎంప్లాయిస్ కాలనీ హైస్కూల్ నందు ఐ సి డి ఎస్ సి డి పి ఓ శ్రీమతి శారద శాంతి గారి, ఏ సి డిపో వీరభద్ర గారు, ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా ఈరోజు యోగా కార్యక్రమాలు, కిశోర బాలికలకు పోషకాహారం పై అవగాహన హ్యాండ్ వాష్ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి చందన గారు ,ఎంప్లాయిస్ కాలనీ వార్డ్ కౌన్సిలర్ ఇక్బాల్ గారు, పోషణ అభియాన్ శ్రీమతి సితార గారు, హై స్కూల్ పాఠశాల నందు ఉపాధ్యాయులు, మధిర వన్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## దాడులు ఆపకపోతే ఉద్యమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ప్రజాపాలన :డిసిసిబి బ్యాంకు వారు జూలూరుపాడు మండలంలో దళితుల ఇళ్లపై ఇండ్లు జప్తు చేస్తామని దాడులు చేస్తున్నారు ఆ దాడులు ఆపకపోతే తెలంగాణ ఎమ్మార్పీఎస్ నుంచి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలంగాణ ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోదుగు రామకృష్ణ బ్యాంకు అధికారులకు హెచ్చరిస్తున్నాను.ఆయన మాట్లాడుతూ ఒకపక్కన కూలీ లేక ఇబ్బందులు పడుతుంటే డబ్బులు కడతారా లేదా ఇండ్లు జప్తు చేయాలా దళిత కాలనీలకు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారు గత ఐదు సంవత్సరాల క్రితం ఐదుగురు సభ్యులకు 50,000 లోను ఇచ్చినారు ఇట్టి డబ్బులను ఐదు సంవత్సరాల తర్వాత ఇండ్లపై వచ్చి కార్లు జీపులు టాటా ఏసీలు 30 మంది బ్యాంకు అధికారులు పోలీసు వారు వచ్చి డబ్బులు కట్టండి అని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు దళితులను ఇబ్బందులకు గురి ఇ చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారికి ఏదైనా అన్యాయం జరిగినా బ్యాంకు ముందు ముట్టడి చేస్తామని బ్యాంకు నిబంధన ప్రకారం చెప్పండి కానీ ఇండ్లు సామాన్లు జప్తు చేస్తామని దళితులను భయభ్రాంతులకు గురి చేస్తే మూల్యం తప్పదని హెచ్చరిస్తున్నాను ఈ సమావేశంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద సురేష్ కిన్నెర రవి మంద మోషే మంద రమేష్ నార పోగు చిన్న నరసింహారావు పోతురాజు మోహన్ రావు గార్లపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలి:ఎమ్మార్పీఎస్

జగిత్యాల, మర్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం ఆవరణలో విలేకరుల సమావేశంలో జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుమాల గంగారం మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2021 2022 బడ్జెట్ సమావేశంలో దళితులకు 26 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. మందకృష్ణ మాదిగ గత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో ఎస్టి ఎస్సిల దళితుల భూములను లాక్కోవడం వలన భూములు కోల్పోతున్న బాధితుల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా మందకృష్ణ మాదిగ భూములు కోల్పోతున్నటువంటి వారికి అండగా రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల్లో దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ చేస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ భూపంపిణీ అమలు చేయకుండ ఉన్న భూములను బలవంతంగా లాక్కోవడంన్నీ నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మూడెకరాల భూమి వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రిటైర్మెంట్ 58 సంవత్సరాల నుండి 61 కి పెంచడం వలన నిరుద్యోగ యువతను పెంచి పోషించడమే అని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో పడిగెల మల్లయ్యమాదిగ దుమాలపెద్ద గంగారాం మాదిగ మీసాల సాయిలు మాదిగ బొల్లె అనిల్ మాదిగ ప్రవీణ్ మాదిగ రాజేష్ మాదిగ పాల్గొన్నారు.





## ఖమ్మం నుంచి షర్మిల పోటీ

ఖమ్మం, మార్చి 24, (ప్రజాపాలన,ప్రతినిధి):తెలంగాణలో రాజన్న రాజ్యం స్థాపిస్తానంటూ.. రాజకీయ అరంగేట్రం చేసిన వైఎస్ జగన్ సోదరి వైఎస్ షర్మిల త్వరలోనే రాజకీయ పార్టీని పెట్టబోతున్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడమా ? లేక ప్రధాన ప్రతిపక్షంగా చక్రం తిప్పడమా ? అనే వ్యూహంతో వైఎస్ షర్మిల జోరుగా ముందుకు సాగుతున్నారనే అంచనా ఉంది. అయితే.. దీనికి ముందు.. పార్టీ (ఇంకా ప్రకటించాల్సి ఉంది) అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల ఎక్కడ నుంచి పోటీ చేయనున్నారు ? ఏ నియోజకవర్గం అయితే..ఆమెకు కంచుకోటగా ఉంటుంది? అనే అంశాలు రాజకీయంగా చర్చకు వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం.. ఖమ్మం జిల్లా (ఏపీ సరిహద్దు) నుంచి వైఎస్ షర్మిల రాజకీయ ప్రవేశం ఉంటుందని చెబుతున్నారుఖమ్మం జిల్లాను తీసుకుంటే.. ఇక్కడి రెండు నియోజకవర్గాలు..కాంగ్రెస్‌కు ఒకప్పుడు కంచుకోటలుగా ఉన్నాయి. వాటిలో ఒకటి పాలేరు రెండోది కొత్తగూడెం. ఈ రెండిట్లోనూ వైఎస్ హయాంలో కాంగ్రెస్ జెండానే ఎగరగా? ఇక్కడ ఇద్దరు నేతలు మంత్రులు కూడా అయ్యారు. కొత్తగూడెంలో వనమా వెంకటేశ్వరరావు.. పాలేరులో రాంరెడ్డి వెంకటరెడ్డి ఇద్దరూ మంత్రులుగా పనిచేశారు. వైసీపీ ఆవిర్భవించిన తర్వాత.. రెండు రాష్ట్రాల్లోనూ 2014లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైసీపీ మూడు సీట్లు గెలుచుకోవడంతో పాటు పలు నియోజకవర్గాల్లో భారీగా ఓటు బ్యాంకు సాధించింది. అందుకే వైఎస్ షర్మిల ఖమ్మం జిల్లాపై దృష్టి పెట్టారు. ఇక్కడ కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తంగా వైసీపీకి అనుకూలంగా మారిపోయింది. ప్రధానంగా వైఎస్ అభిమానులు ఎక్కువగా ఉన్నది కూడా ఖమ్మంలోనే కావడంతో ఆ పార్టీకి కలిసి వచ్చింది. ఈ రెండు నియోజకవర్గాల్లో సామాజిక సమీకరణలతో పాటు క్రిస్టియన్, మైనార్టీ ఓటు బ్యాంకు కూడా నాడు వైసీపీకి అనుకూలంగా ఉంది. ఇక్కడ ఏపీ సెటిలర్స్ ఓటింగ్ ఉండడంతో కూడా వైఎస్ షర్మిల పోటీకి ఈ జిల్లానే ఎంచుకోవాలని దాదాపు నిర్ణయం తీసుకున్నట్టే అంటున్నారు. ప్రధానంగా పాలేరు మీదే షర్మిల దృష్టి ఉందంటున్నారు. వైఎస్ తనయగా.. తనను పాలేరు ప్రజలు ఆశీర్వదిస్తారని.. వైఎస్ షర్మిల ఒక అంచనాకు వచ్చినట్టు సమాచారం.వైఎస్ షర్మిల గతంలో పాదయాత్ర చేసినప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆమెకు బ్రహ్మరథం పట్టారు. ఇటీవల ఖమ్మం రాజకీయ నేతలు, వైఎస్ అభిమానులతో చర్చలు జరిపినప్పుడు కూడా పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాల పరిస్థితులనుఆమె ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. దీనిని బట్టి వైఎస్ షర్మిల చూపు ఈ జిల్లా మీదే ఉందనే విషయాన్ని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మొత్తానికి వైఎస్ షర్మిల పోటీ చేసే జిల్లాపై అయితే.. ఒక క్లారిటీ వచ్చిందని అంటున్నారు పరిశీలకులు.

షర్మిలతో స్వర్ణజిత్ సేన్ భార్య భేటీ

వైఎస్ షర్మిల కొత్త పార్టీ పెట్టేందుకు జరుగుతున్న ముందస్తు ప్రయత్నాల నేపథ్యంలో మరో కీలక వ్యక్తి ఆమెతో భేటీ అయ్యారు. దీన్ని బట్టి చూస్తే వైఎస్ షర్మిల పెట్టబోయే పార్టీలో ఆయన చేరే సూచనలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డీజీపీగా పని చేసిన స్వరన్ జీత్ సేన్ భార్య అనితా సేన్ బుధవారం వైఎస్ షర్మిలతో బంజారాహిల్స్‌లోని లోటస్ పాండ్‌లో భేటీ అయ్యారు. షర్మిల లోటస్ పాండ్ ఆఫీస్‌లో వైఎస్ షర్మిలను స్వరన్ జీత్ సేన్ సతీమణి అనితా సేన్ కలిశారు. వైఎస్ షర్మిల, బ్రదర్ అనిల్ కుమార్‌తో అనితా సేన్ కాసేపు చర్చలు జరిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్వరన్ జీత్ సేన్ డీజీపీగా పనిచేశారు. ఆ సమయంలో వైఎస్‌కు ఈయనకు సత్సంబంధాలు ఉండేవి. తాజాగా వైయస్ షర్మిల తెలంగాణలో పెట్టబోయే పార్టీకి స్వరన్ జీత్ సేన్ సలహాదారుడిగా పనిచేసే అవకాశముందని చర్చ జరుగుతోంది. ఇప్పటికే వైఎస్ హయాంలో పని చేసిన మాజీ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు షర్మిలను కలిసి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. కొందరిని ఆమె పెట్టే పార్టీకి సలహాదారులుగా కూడా షర్మిల నియమించుకున్నారు.

## ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులకు న్యాయం చేయాలి

### ఎంఎస్పి జిల్లా కన్వీనర్ పూల బోయిన మొండయ్య



ఆసిఫాబాద్ జిల్లా మార్చి24 (ప్రజాపాలన,ప్రతినిధి): జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనేతరులకు న్యాయం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) జిల్లా కన్వీనర్ పూల బోయిన మొండయ్య కోరారు. జిల్లా కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొండయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు కాకుండా గిరిజనేతరులు అనేకమంది నివశిస్తున్నారన్నారు. వీరంతా తమ ఆస్తులకు సంబంధించి సరైన భద్రత లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో నని ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వీరికి ఎలాంటి భద్రతా పరమైన చర్యలు చేపట్టకపోవడం శోచనీయం అని అన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాలు ఏజెన్సీ చట్టాల కింద ఉన్నాయని వాటిలో 50 శాతం పైగా బీసీ, మైనారిటీ, ఓసి, కమ్యూనిటీలు, ఉన్నాయని, అయినప్పటికీ అక్కడ భూములపై ఆస్తుల అమ్మకాలపై కేవలం ఎస్టీ లకు మాత్రమే అధికారాలు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై సరైన చర్యలు తీసుకొని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులకు రక్షణ కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కో కన్వీనర్ భీమ్ రావు, ఎం ఎస్ పీ కోఆర్డినేటర్ రేగుంట మహేష్, నాయకులు చందు, బక్కయ్య, తదితరులు ఉన్నారు.


## మహానుభావుల త్యాగాలు, పోరాటాల ఫలితమే భారత దేశానికి స్వాతంత్ర్యం:జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి , మార్చి 24, ప్రజాపాలన :ఎందరో మహానుభావుల త్యాగాలు, పోరాటాల ఫలితమే భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహ ఆవరణ నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు తలపెట్టిన ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బారత దేశం స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న సందర్భంలో స్వతంత్ర భారత అమృత మహెూత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగం, పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్య ఫలాలు మనం అనుభవిస్తున్నామని, బ్రిటీష్ పాలన కాలంలో ప్రజల్లో చైతన్యం నింపి స్వతంత్ర్య పోరాటంలో అందరిని మమేకం చేయడంలో ఎందరో మహానుభావుల కృషి ఉందని అన్నారు.స్వాతంత్ర్యం సాధించడంలో వారు పడిన కష్టాన్ని మనం గౌరవించాలని, విలువ తెలుసుకొని మసులుకోవాలని అన్నారు. మహనీయుల స్మరించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ మహెూత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 3వ తేదీన కవి సమ్మేళన త్యాగాలను కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం సాధించడానికి బయట నుండి వచ్చిన వారితో పోరాటం చేశారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మనతో మనమే పోరాటం చేయవలసిన అవసరం ఉందని, మనలో ఉన్న సమస్యలను మనమే జయించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి, అభ్యున్నతి సాధించాలని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు ఉన్న పరిస్థితులు స్వాతంత్ర్యానంతరం స్థితులను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఆలోచన చేయాలని కోరారు. ఆయా రంగాలలో సంబంధిత వ్యక్తులు కీలకపాత్ర పోషించాలని, దేశంలో నెలకొన్న సమస్యలపై ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఉదయకుమార్, ఎ.సి.పి., కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్, రాజన్న మండల అధికారి శ్యామలాదేవి, జిల్లా క్రీడల, యువజన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు నాయకుని పేరుతో క్వాటరుకు తాళం

### - కౌన్సిలర్ భర్త నిర్వాహకం
### - ఇదేమిటని ప్రశ్నిస్తున్న స్థానికులు



ప్రజాపాలన - క్యాతనపల్లి, 24 మార్చి : మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ సమీపాన గల సింగరేణి క్వాటరుకు తాళం వేసి ఆక్రమించుకున్న ఓ అధికార పార్టీ నాయకుడు. ఏరియా పర్సనల్ విభాగం అధికారుల దృష్టికి రావడంతో స్పందించిన అధికారులు ఆక్రమణకు గురైన క్వాటరు వద్దకు వచ్చి పరిశీలించారు. క్వాటరును ఆక్రమించిన వ్యక్తి రా.. మి.. డి.. అని తెలియజేశారు. అధికార పార్టీకి సంబంధించి ఆ నాయకుడు అధికారితో మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ తో ఫోన్ చేయించా అని చరవాణిలో చెప్పడంతో ఉ. న్నతాధికారులకు అధికారికంగా చెప్పి క్వాటరును అలాట్మెంట్ చేయించుకోవలసి ఉంటుందని సూచించినట్లు తెలియజేశారు. ముందస్తుగా ఆక్రమించిన వ్యక్తికి సమాచారం ఇచ్చినప్పటికి తను క్వాటరు వద్దకు రాలేదని తెలిపారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ భర్త క్వాటరును ఆక్రమించడంతో ప్రజలు, నాయకులు ఇదేం తీరు అని ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు చెన్నూరు నియోజకవర్గంలో బాల్క సుమన్ కోట్లాది రూపాయలు పెట్టి నియోజకవర్గంతో పాటు క్యాతనపల్లి పురపాలక సంఘాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుంటే, నాయకుడు చేసే అభివృద్ధిని అబాసుపాలు చేసే విధంగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ జూనియర్ ఇన్స్ పెక్టర్ మోట నారాయణ, జమేదార్ లక్ష్మణ్, సెక్యూరిటీ సిబ్బంది బిక్షపతి, శ్రీనివాస్, సంజీవులు పాల్గొన్నారు.

## దొంగకు జైలు శిక్ష జరిమాన

దండేపల్లి, మార్చి 24, ప్రజాపాలన :దొంగతనం కేసులు టేకం రాము ఆలియాస్ టాకూర్ రాము అనే నిందితునికి బుధవారం లక్సెట్టిపేట న్యాయస్థానం ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాలయ జరిమాన విధించింది. నిందితుడు కొమురంభీం జిల్లా కొండపల్లి గ్రామానికి చెందిన వాడు కాగా 2020సంవత్సరం ఆగస్టు 12న దండేపల్లి పట్టణంలోని కొండవేణి పద్మ అనే మహిళ తన ఇంట్లో పది వేల రూపాయలు దొంతనం చేసినట్లు నిందితునిపై పిర్యాదు చేయగా ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హజరుపర్చడం జరిగింది. పిపి ఉపేందర్, సిడివో మదు సాక్షులను ప్రవేషపెట్టడంతో నేరం ఋజువు కావడంతో జడ్జ్ లక్ష్మణాచారి నిందితునికి ఈశిక్ష ఖరారు చేసారు.

## కలెక్టర్‌కు ఫిర్యాదు

తాందూర్ మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యతలు లేకుండా ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకొని ఓటు వేశారని తాను ఎమ్మెల్యేగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు అదేవిధంగా తాందూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న దొంగ ఓటు వేశారని అధికారులు విచారణ చేస్తున్నారు తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భారత దేశంలో ఎక్కడా కూడా విమర్శలు చదవలేదని కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

## మధిర మునిసిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం:జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర,మార్చి 24, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు.బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 4,13 వార్డుల్లో నూతనంగా నిర్మించే సిమెంట్ రోడ్ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించే బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం చేపట్టి పట్టణాల్లో ఉన్న సమస్యలను, గుర్తించి,అవి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరావు మధిర సొసైటీ అధ్యక్షులు బిక్కి ప్రసాద్ కౌన్సిలర్ 13 వార్డు కౌన్సిలర్ బిక్కి అనిత, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయాకర్, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు పట్టణ బాధ్యులు కనుమూరి వెంకటేశ్వరావు పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, పళ్ళ పోతుల ప్రసాదరావు, మిరియాల సీతారామయ్య, కొటారి రాఘవరావు అబ్బూరి రామన్ పాల్గొన్నారు.

## భారత బంద్‌ను విజయవంతం చేయండి

### ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ

హైదరాబాద్ మార్చి 24 ప్రజాపాలన: ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మూడు రైతాంగ వ్యతిరెక వ్యవసాయ చట్టాలు ప్రజాస్వామ్య పాలనకు గొఢలి పెట్టులావున్నాయి. రైతు ఆరుగాలం శ్రమించి తాను పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించేందుకు న్యాయపోరాటం చేయడానికి కూడ వీలులేకుండా చట్టాలను తేవడం, పరిష్కారానికి వెసులు బాటుని నిరోధించడం, వ్యవసాయ కార్మిక , కర్షక జనబాహుల్యపు ప్రజాస్వామ్య హక్కుల తీవ్ర ఉల్లంఘనగా పరిగనించాలి. రాజ్యాంగ%శీ% లొ పొందుపరచిన హక్కులను కాల రాయడం తప్ప ఇది మరొకటి కాదు. న్యాయ వ్యవస్థను అపహాస్యం చేసే ఉద్దేశ్యం తోతీసుకు వచ్చిన చట్టమే అనడంలొ సందేహం లేదు. ఈ చట్టం అమలు కోట్లాది భారతీయ శ్రామిక జనావళికి ఆహార భద్రతకు పెను ముప్పు.అందుకే ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఈ చట్టాలను ఖండిస్తూ డిసెంబర్ 2020 నుండి ప్రచారం కొనసాగిస్తున్నయి. ఈ క్రమంలో 2021 మార్చ్ 26 వ తారీఖున భారత దేశ వ్యాప్తంగా తలపెట్టబడిన “” భారత్ బంద్ “ కార్యక్రమానికి మద్ధతు తెలుపుతూ ప్రజలు అందరూ ఈ బంద్ లొ పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిస్థున్నది ఈ కార్యక్రమంలో టి. లక్ష్మీ దేవి, అధ్యక్షులు బి. నరసింహ, కార్యదర్శి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ. తెలంగాణ రాష్ట్ర కమిటీ తదితరులు పాల్గొన్నారు.


## భయపెడుతున్న సెకండ్ వేవ్

హైదరాబాద్, మార్చి 24, :దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న తీరు చూస్తుంటే సెకండ్ వేవ్ తప్పదనే భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. కేసుల సంఖ్య పెరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధపడుతోంది.కరోనా వైరస్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న తెలంగాణ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. కోవిడ్ చికిత్స కోసం వైద్య సిబ్బంది నిరంతరం శ్రమించాల్సి రావడంతోపాటు.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సతమతమైంది. ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న తెలంగాణ సర్కారుకు.. రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతుండటం కలవరానికి గురి చేస్తోంది. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న తీరును చూస్తుంటే సెకండ్ వేవ్‌కు దారితీస్తుందేమోనని తెలంగాణ ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు.కరోనాను ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని డాక్టర్ శ్రీనివాస రావు తెలిపారు. గాంధీ హాస్పిటల్‌లో కరోనా రోగుల కోసం పడకలను పెంచుతామన్న ఆయన.. అవసరమైతే మరోసారి గాంధీ హాస్పిటల్‌ను కరోనా సేవలకు పరిమితం చేస్తామన్నారు. కరోనా కట్టడి కోసం పరీక్షలను పెంచడంతోపాటు.. కాంటాక్టులను గుర్తించడం, చికిత్సపై అప్రమత్తంగా ఉన్నామని ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ తెలిపారు. పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్రతో పోలిస్తే తెలంగాణలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయన్నారు.గత 24 గంటల్లో రాష్ట్రంలో 400కిపైగా కరోనా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం తెలంగాణలో 3151 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మన దేశంలో మొత్తం కోవిడ్ కేసుల సంఖ్య 1.16 కోట్లు దాటింది. రాష్ట్రంలో క్రమంగా కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటం.. పెద్ద సంఖ్యలో పాఠశాల విద్యార్థులు ఇన్ఫెక్షన్‌కి గురవుతుండటంతో.. మార్చి 24 నుంచి పాఠశాలలను మూసివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.



# వెండి తెర.. బుల్లి తెర ఇక ఓటీటీపై కింగ్

టాలీవుడ్ కింగ్ నాగార్జున హీరోగా సుదీర్ఘ కాలం పాటు స్టార్ హీరోగా వెలుగు వెలుగుతున్నారు. వెండి తెరపై స్టార్ గా కంటిన్యూ అవుతూనే మీలో ఎవరు కోటీశ్వరుడు షో తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. బుల్లి తెరపై స్టార్ డంను దక్కించుకున్న కింగ్ నాగార్జున త్వరలో ఓటీటీ ప్లాట్ ఫామ్ పై కూడా కనిపించబోతున్నట్లుగా ఆయన మాటలను బట్టి అర్థం అవుతోంది. మీలో ఎవరు కోటీశ్వరులు మరియు బిగ్ బాస్ షో లకు హోస్టింగ్ చేసిన తర్వాత ప్రేక్షకులకు మరింత దగ్గర అయ్యేందుకు నాగ్ ఓటీటీ వైపు కూడా చూస్తున్నాడని అనిపిస్తుంది.



నాగార్జున నటించిన వైల్డ్ డాగ్ సినిమా విడుదలకు సిద్దం అవుతుంది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటీటీ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. నాగార్జున మాట్లాడుతూ సినిమా లు అనేవి ఎంటర్ టైన్మెంట్స్ ను ఎప్పటికి అందిస్తూనే ఉంటాయి. అయితే వెబ్ సిరీస్ లు అనేవి పరిమితులు లేకుండా చేసేందుకు అవకాశంను కల్పిస్తున్నాయి. మీరు ఓటీటీలో నటించే అవకాశం ఎంత వరకు ఉంది అంటూ ప్రశ్నించిన సమయంలో తప్పకుండా మంచి కథలతో వస్తే నటించేందుకు సిద్దం అన్నాడు. తనను తాను ప్రేక్షకులు విలక్షణంగా చూపించేందుకు నాగార్జున ఎప్పుడు సిద్దంగా ఉంటాడు. అందులో భాగంగానే ఓటీటీ కంటెంట్‌లో కూడా నటించేందుకు ఓకే చెప్పాడు. ఏ డైరెక్టర్ మొదటగా నాగార్జునను ఓటీటీలో చూపిస్తాడో చూడాలి.

# ఎన్టీఆర్ బావమరిది సినిమా స్టార్ట్ అయ్యేది అప్పుడేనా..?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ చంద్ర హీరోగా పరిచయం కానున్నాడని ఈ మధ్య వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తారక్ సతీమణి లక్ష్మీప్రణతి తమ్ముడు నితిన్. ఇప్పటికే నటనలో మార్షల్ ఆర్ట్స్ లోను శిక్షణ తీసుకున్న నితిన్.. హీరోగా ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధమైందని సమాచారం. టాలీవుడ్ కు ఎంతో మంది నటీనటులను సాంకేతిక నిపుణులను పరిచయం చేసిన క్రియేటివ్ డైరెక్టర్ తేజ నితిన్ చంద్రను హీరోగా లాంచ్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. తేజ ఇటీవలే 21 ఏళ్ల క్రితం తను డైరెక్ట్ చేసిన 'చిత్రం' సినిమాకి సీక్వెల్ గా ''చిత్రం 1.1'' చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'చిత్రం మూవీస్' మరియు 'ఎస్



స్టూడియోస్' సంయుక్తంగా నిర్మించే ఈ యూత్ ఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ తో 45 మంది కొత్తవాళ్ళని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నానని తేజ వెల్లడించారు. అయితే ఇందులో హీరోగా ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ చంద్ర ఆల్మోస్ట్ కన్ఫర్మ్ అయినట్లేనని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. అంతేకాకుండా ఏప్రిల్ 18న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమవుతుందని అనుకుంటున్నారు. ఇకపోతే బావమరిది ఎంట్రీ వెనుక ఎన్టీఆర్ ప్రోద్బలం ఎంత మేరకు ఉందనే విషయం మీద ఇంకా క్లారిటీ రాలేదు.

# వకీల్ సాబ్ ట్రైలర్ వచ్చేస్తోంది డేట్ ఫిక్స్!

పవర్ స్టార్ మేనియా ఫ్యాన్స్ ను ఊపేయబోతోంది. వకీల్ సాబ్ మూవీ రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో ప్రమోషన్ స్పీడ్ పెంచింది యూనిట్. ఇప్పటి వరకూ ఓ మోస్తరుగా సాగిన ప్రచారం.. ఇక పీక్ స్టేజ్ కు తీసుకెళ్లేందుకు ట్రై చేస్తోంది వకీల్ సాబ్ బృందం.




ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి మూడు పాటలు రిలీజ్ చేశాడు దర్శకుడు. 'మగువా మగువా' సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఆ మధ్య వదిలిన టీజర్ సైతం అట్రాక్ట్ చేసింది. ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేసేందుకు సిద్ధమయ్యడు శ్రీరామ్ వేణు. గ్రాండ్ గా టీజర్ ను లాంఛ్ చేయ దానికి ప్లాన్ చేసిన దర్శకుడు.. ఇందుకు ముహూర్తంగా మార్చి 29వ తేదీని నిర్ణయించారు. మరోవైపు.. నిర్మాత దిల్ రాజు బయటి ప్రచారాన్ని స్పీడప్ చేశారు. వకీల్ సాబ్ ప్రమోషన్ ఎవరెస్టును తాకాలంటే.. ఖచ్చితం గా ప్రీ-రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించాల్సిందేనని నిర్ణయించారు. ఈ మేరకు కోటి రూపాయలు ఖర్చు చేసి బంబాట్ గా వేడుక నిర్వహించేందుకు స్కెచ్ గీస్తున్నారట. అంతేకాదు.. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి తో పాటు రామ్ చరణ్ కూడా రాబోతున్నారని తెలుస్తోంది. వకీల్ సాబ్ వేదికపై చిరు పవన్ చెర్రీ కనిపిస్తే.. ప్రమోషన్ ఆకాశాన్ని తాకడం ఖాయమని లెక్కలు వేస్తున్నారట నిర్మాత. ఏప్రిల్ 9వ తేదీ నుంచి థియేటర్లలో వకీల్ సాబ్ సందడి మొదలు కానున్న నేపథ్యంలో.. ఏప్రిల్ మొదటి వారంలోనే ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్నట్టు సమాచారం.




# సినిమాల్లోకి మరో వారసుడు.. ప్రముఖ కమెడియన్ కొడుకు ఎంట్రీ!

వెండితెరపై కమెడియన్ సుధాకర్ స్టామినా ఏంటన్నది అందరికీ తెలిసిందే. హీరోగా విలన్ గా కమెడియన్ గా.. ఆయన పోషించిన ప్రతీ పాత్ర ప్రేక్షకులను అలరించింది. అయితే.. తెలుగు ప్రేక్షకులకు మాత్రం ఆయన.. కమెడియన్ పిచ్చకొట్టుడు సుధాకర్ గానే సుపరిచితుడు. సినిమా ఇండస్ట్రీ మద్రాసులో ఉన్నప్పుడే హీరోగా ఓ వెలుగు వెలిగారు. సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నప్పుడు చిరంజీవి సుధాకర్ హరిప్రసాద్ చెన్నైలో ఒకే రూమ్ లో ఉండేవారు. ఆ సమయంలో దర్శకుడు భారతీ రాజా సుధాకర్ కు ఛాన్స్ ఇచ్చారు. ఆ విధంగా.. 'కిళుక్కెమ్ పోంగెమ్ రెయిల్' అనే చిత్రం ద్వారా హీరోగా తెరంగేట్రం చేశారు సుధాకర్. ఆ తర్వాత.. ఆయన వెనుదిరిగి చూసుకోలేదు. వరుస సినిమాలు సూపర్ హిట్లతో తమిళనాట స్టార్ హీరోగా మారిపోయారు. దాదాపు 45 చిత్రాల్లో హీరోగా నటించారు. సుధాకర్ హీరో అయిన చాలా కాలం తర్వాత చిరంజీవికి అవకాశం వచ్చింది. ఆ తర్వాత ఇండస్ట్రీ మద్రాస్ నుంచి హైదరాబాద్ కు తరలివచ్చింది. ఈ క్రమంలోనే తెలుగులో చిరంజీవి హీరోగా వచ్చిన 'యముడికి మొగుడు' చిత్రం ద్వారా టాలీవుడ్ కు పరిచయం అయ్యారు సుధాకర్. నటుడిగానే కాకుండా.. పలు చిత్రాలను కూడా ఆయన నిర్మించారు.

ఆ తర్వాత 2010లో అనారోగ్యానికి గురయ్యారు. బ్రెయిన్ స్ట్రోక్ తో దాదాపు 40 రోజులు కోమాలో ఉన్నారు. ఆ తర్వాత సుధాకర్ కోలుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగానే ఉందని చెబుతున్న ఆయన.. వేగంగా




నడవలేకపోతున్నట్టు చెప్పారు. కాగా.. తన కుమారుడు బెనిడిక్ మైఖేల్ సినిమాల్లోకి రాబోతున్నట్టు సుధాకర్ ప్రకటించారు. ఓ ప్రాజెక్టు సిద్ధమైందని స్క్రిప్టు వర్క్ కూడా జరుగుతోందని తెలిపారు.

కొత్త దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్టు చెప్పారు. కాగా.. బెనిడిక్ మాట్లాడుతూ.. తాను హీరోగానే చేయాలని చూడట్లేదని నాన్నలా ఏ పాత్ర వచ్చినా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గతంలో సినిమాల గురించి పెద్దగా ఆలోచించలేదని ఇప్పుడు మాత్రం యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ పెరిగిందని చెప్పాడు బిన్నీ. మరి ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుంది? ఇతర వివరాలు ఏంటన్నది తెలియాల్సి ఉంది.

# ఇళయదళపతి 65: విజయ్ సరసన బుట్టబొమ్మ ఫైనల్!

కోలీవుడ్ స్టార్ ఇళయదళపతి విజయ్ 65వ సినిమాలో బుట్టబొమ్మ ఛాన్స్ కొట్టేసింది. యంగ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ మూవీలో.. పూజాహెగ్డేను ఫైనల్ చేసినట్లు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఈ మేరకు ఓ వీడియోను కూడా రిలీజ్ చేసింది. ''కళానిధి మారన్ సమర్పించు.. దళపతి 65.. స్టన్నింగ్ దివా.. పూజా హెగ్డే వెల్కమ్ ఆన్ బోర్డ్'' అంటూ గ్రాండ్ వెల్కమ్ చెప్పారు మేకర్స్. ఈ వీడియోను ట్విటర్ లో అధికారికంగా పోస్ట్ చేసింది సన్ పిక్చర్స్. ఇదే వీడియోను పూజాహెగ్డే కూడా షేర్ చేసింది. ఫెంటాస్టిక్ యాక్టర్ విజయ్ తో కలిసి ఈ సినిమాలో భాగం అవుతుండడం ఎంతో ఆనందంగా ఉందని షూటింగ్ మొదలయ్యే వరకు ఆగలేకపోతున్నానని రాసుకొచ్చింది పూజా. ఈ చిత్రానికి మ్యూజిక్ సంచలనం అనిరుధ్ స్వరాలు సమకూర్చబోతున్నారు. ఇప్పటికే టాలీవుడ్ లో టాప్



పొజిషన్ లో ఉన్న పూజా.. ఈ సినిమాతో కోలీవుడ్లోనూ బిజీ అయ్యే ఛాన్స్ ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వీడియో సాంగ్: 'రంగ్ దే' నుంచి కలర్ ఫుల్ 'రంగులే రంగులే'




యువ హీరో నితిన్ - కీర్తి సురేశ్ జంటగా నటించిన ''రంగ్ దే'' సినిమా ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిత్ర యూనిట్.. తాజాగా ఈ సినిమా నుంచి 'రంగులే' అనే మరో గీతాన్ని విడుదల చేశారు. ఇప్పటికే ఈ మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీకి రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ అందించిన మ్యూజికల్ ఆల్బమ్ శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ క్రమంలో వచ్చిన 'రంగులే రంగులే..' వీడియో సాంగ్ కూడా సంగీత ప్రియులను అలరోస్తోంది. 'నా కళ్ళలో కొత్త నీలి రంగు పొంగెనే.. అవి నిన్ను చూసినప్పుడే.. నా చెంపలో కొత్త ఎరుపు రంగు పుట్టెనే.. నువ్వు నన్ను చూసినప్పుడే' అంటూ సాగిన ఈ పాటకు దేవిశ్రీ మంచి ట్యూన్ సమకూర్చాడు. 'రంగులే రంగులే నువ్వు పక్కనుంటే రంగులే' అంటూ ఓ అమ్మాయి తన మనసులోని ప్రేమను రంగులతో తెలియజెప్పే విధంగా లిరిసిస్ట్ శ్రీమణి అర్థవంతమైన సాహిత్యం అందించారు. ఈ పాటను సింగర్ శ్వేత మోహన్ ఆలపించారు. లెజెండరీ సినిమాటోగ్రాఫర్ పీసీ శ్రీరామ్ అందించిన అందమైన విజువల్స్ తో ఈ వీడియో సాంగ్ కలర్ ఫుల్ గా ఉంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో నితిన్ - కీర్తి వేసిన సింపుల్ స్టెప్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రానికి ఇటీవలే బెస్ట్ ఎడిటర్ గా నేషనల్ అవార్డ్ అందుకున్న నవీన్ నూలి ఎడిటింగ్ వర్క్ చేశారు. ఈ సినిమాని పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మించాడు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989